ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
19-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 291 పేజీలు: 08+4 వెల: 6.50

కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు

రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన గెహ్లోత్



సోమవారం రియోడిజెనీరోలో జరిగిన జి-20 సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ ప్రభృతులు

## పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

### జి-20 ప్రారంభ సదస్సులో ప్రధాని మోడీ

**రియోడిజెనీరో, నవంబరు 18:** పేదరికం, ఆకలిదప్పులనుంచి ప్రజలను విముక్తిచేసే కార్యాచరణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జి20 దేశాలకు ప్రధానిమోడీ విజ్ఞప్తి చేసారు. >>2

# ఏడు కీలక బిల్లులు ఆమోదం



### 'స్థానిక' పోటీకి సంతానం నిబంధన ఇకలేదు..
### ఆరోగ్యవర్సిటీ, పంచాయతీరాజ్ సవరణ, లాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లులు ఆమోదం
### మెడికల్ ప్రాక్టీషనర్ల చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టారు,వీటిని అసెంబ్లీ నిశితంగా చర్చించి ఆమోదించారు.అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వార్షిక ఆడిట్ రిపోర్టు, 2017-18, 2018-19, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ. ప్రవేశ పెట్టారు. డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎంఎల్‌ఏలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.తీసుకు వచ్చారు. 2024-25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్‌పై చర్చ.. ఓటింగ్ నిర్వహించాలనుకున్నారు.అయితే సభ బిల్లును ఆమోదించింది.

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తరపున పంచాయితీరాజ్ డిమాండ్‌కింద 11,846.92 కోట్ల గ్రాంట్, గ్రామీణాభివృద్ధి గ్రాంట్ కింద 7949.87కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్స్ సభలో ప్రవేశపెట్టా

మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్.. నైపుణ్యాభివృద్ధి,శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్.. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద500.51 కోట్ల గ్రాంట్ పెట్టపెట్టారు. **ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్.** వైద్యం ఆరోగ్యం కింద 18421.04 కోట్ల గ్రాంట్. **ఎస్సీసంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి..** సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్ **స్త్రీ.శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి** మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్.. ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్.. లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ **ఎన్ఎండీ ఫరూఖ్** మైనారిటీల సంక్షేమం కింద 2808.75 కోట్ల గ్రాంట్.. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ 1227 కోట్లు గ్రాంట్ సభ ముందు పెట్టారు, శాసనసభలో ముందుగా ప్రశ్నోత్తరాలు. అనుసరణగా జీరో అవర్ జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున ఏపీ పంచాయతీరాజ్ సవరణ 2024 బిల్లు ప్రవేశ పెట్టారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఏపీ మునిసిపల్ లా సవరణబిల్లు 2024 ప్రవేశ పెట్టారు,వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సవరణ బిల్లు 2024, ఏపీ ఆయుర్వేదిక్, హోమియోపతిక్ మెడికల్ >>2

## 3గంటలలోపే వెంకన్న దర్శనం!




### శ్రీవాణి ట్రస్ట్ పేరు మార్పుతో అమలు
### టిటిడి ఉద్యోగుల బ్రహ్మోత్సవ బహుమానం పెంపు
### అన్యమత ఉద్యోగులకు విఆర్ఎస్, లేదా ప్రభుత్వశాఖలకు బదలీ
### టిటిడి బోర్డు తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు

**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు సర్వదర్శనంలో రెండు, మూడు గంటల్లోపే దర్శనభాగ్యం కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశంలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేసేందుకు నిపుణులతో కమిటీని ఏర్పాటుచేసి, నివేదిక ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు చూస్తామని వెల్లడించింది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించారు. ఉద్యోగులను విఆర్ఎస్‌లో పంపడమా లేక ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయించారు. శ్రీవారిని దగ్గరగా దర్శించుకునే అవకాశం ఉన్న శ్రీవాణిట్రస్ట్ పేరును మార్పు చేసి ప్రత్యామ్నాయంగా అదేవిధానంలో భక్తులకు దర్శనం కల్పించడం >>2

## కేబినెట్ భేటీ వాయిదా

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. సీఎం సోదరుడు నారా రామ్మూర్తి రెండ్రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థివదేహానికి కుటుంబసభ్యులు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. సోమవారం సాయంత్రంవరకు సీఎం అక్కడే ఉంటారు. ఈకారణంగా మంత్రివర్గ సమావేశాన్ని వాయిదావేశారు.ఈ సమావేశం ఈ నెల 20వ తేదీసాయంత్రం 4 గంటలకు జరుగుతుందని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది.

## ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం



### ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తు రంగంలో వినూత్న సంస్కరణలు తీసుకుని వచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.నిర్దిష్ట కాలవ్యవధితో ప్రణాళికలు రూపొందించి విద్యుత్తు రంగంతో పాటు రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచుతామన్నారు.ఎక్స్ వేదిక సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ట్విట్‌లో ప్రజలకు పలు విషయాలు వెల్లడించారు.రాష్ట్రాభ్యున్నతి కోసం అసెంబ్లీలో ఏడు కీలక బిల్లులు పెట్టి ఆమోదం పొందామన్నారు.ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది. ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలుపునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు >>2



వార్త

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.

-తులసీదాస్

# రాక్షస క్రీడకు అంతం లేదా?


ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృత రూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు ఇప్పటికే బలైపోయినా వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక కొందరు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ర్యాగింగ్ భూతం విజృంభిస్తున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న మహబూబ్‌నగర్‌లో, నిన్న ఖమ్మం జిల్లాలో అంతకుపూర్వం కర్నూల్‌లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగు చూశాయి. ఖమ్మం జిల్లాలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ అదే కాలేజీలో చదువుతున్న విద్యార్థిని సెలూన్‌కు తీసుకువెళ్లి గుండు గీయించిన ఉదంతం శనివారం ఉదయం వెలుగు చూసింది. అవమాన భారంతో కృంగిపోయిన మెడికల్ విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పి ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయడంతో బాధ్యతల నుంచి ఆ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను తప్పించి విచారణకు నలుగురు ఉన్నత ఉద్యోగులతో కమిటీ వేశారు. అంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ర్యాగింగ్ ఉదంతం చోటు చేసుకున్నది. కొంత కాలం సద్దుమణిగినట్టు కన్పించినా ఇటీవల గత ఐదారు నెలలుగా మళ్లీ ఎక్కువగా మెడికల్ కాలేజీల్లో ఈ ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. యాజమాన్యాలకు తెలిసినా సమర్థించకపోయినా చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ మళ్లీ ఈ ర్యాగింగ్ భూతం జడలు విప్పుతున్నది. 2019-21 మధ్య యుజిసికి అందిన ఫిర్యాదులు తగ్గినట్టు కన్పించినా అవి కొవిడ్ విజృంభణ వల్లనే తగ్గుముఖం పట్టినట్లు చెప్పొచ్చు. 2022లో యుజిసికి వెయ్యి తొంభైనాలుగు ఫిర్యాదులు అందితే 2023కి ఆ సంఖ్య పన్నెండువందల నలభైకిపైగా చేరుకున్నది. ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1977లోనే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ముఖ్యంగా నిందితుల్లో అధికశాతం రాజకీయ అండదండలు, లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో వారి జోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఎన్ని హెచ్చరికలు చేసినా, భయం లేకుండా నిరాటంకంగా ఈ ర్యాగింగ్ కొనసాగుతున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఇంజినీరింగ్ కళాశాలలు, మరికొన్ని మెడికల్ కళాశాలలో సీనియర్లు తమ తోటి జూనియర్ విద్యార్థుల పట్ల సాగించిన స్వలింగసంపర్కం చేష్టల గురించి వినడానికి జుగుప్సాకరంగా ఉంది. పైగా తమ వికృత చేష్టలను వీడియోల్లో రికార్డు చేసి జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ర్యాగింగ్ చేసే ప్రయత్నం సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తుంది. వివేచన, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న ఇలాంటి వారిని విద్యార్థులంటేనే విద్యార్థులకే అగౌరవం. ఈ విషయంలో పాలకులు, కాలేజీల యాజమాన్యాల నిర్లక్ష్యం కూడా తక్కువేమీ కాదు. ఏదో సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత అందరూ మరిచిపోయిన పిదప మళ్లీ యధాతథంగా వారిని కాలేజీల్లో చేర్చుకోవడం జరిగిపోతుండడంతో ఈ రాక్షసక్రీడకు అంతం లేకుండాపోతున్నది. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దం ఆరంభంలో మొదలైంది. ఇది రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో అడుగు పెట్టిన విద్యార్థులకు బెరుకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృత కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థులెందరో ఈ వికృత క్రీడకు బలయ్యారు. అకారణంగా మెరికల్లాంటి తమ పిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఇక ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తిచెప్తున్న సంఘటనలు కూడా ఎన్నో చోటు చేసుకున్నాయి. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా ఈ రాక్షస క్రీడ ఇంత వికృత రూపం దాలుస్తున్నా నిందితులను సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందుంచి శిక్ష వేయించలేకపోతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింత పశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఎలా తీర్చగలం? పాలక పెద్దలు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పక్షపాతరహితంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ఈ ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, నిబంధనలు, ప్రకటనలు అన్నీ నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూనే ఉంటారు.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## పార్కుల నిర్వహణలో మార్పు రావాలి ?

పెరుగుతున్న జనాభా కారణంగా, పట్టణాలు నానాటికీ విస్తరిస్తున్నాయి. వీటికితోడు ఎప్పటికప్పుడు రూపుమార్చుకుంటున్న పారిశ్రామిక సంస్కృతి ప్రతి ఒక్కరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కాస్తంత ఉక్కపోత తిప్పుకొనేందుకు వీలుగా పలువృత్తులు ఉద్యోగాలు, వ్యాపారాల్లో తలమునకలయ్యేవారు కుటుంబసభ్యులతో కలసి పార్కులకు వెళ్లడంసహజం. వారుకోరుకుంటున్న ఎంతో కొంత ఆహ్లాదం, విశ్రాంతి అక్కడ ఎంతమాత్రం దక్కకపోవడమే అసలు సమస్య. శుభ్రత లోపించి కొన్ని, నిర్వహణ కొరవడి ఇంకొన్ని ఆక్రమణల వంటి ఇతర కార్యకలాపాలకు నెలవుగా మారి మరికొన్ని పార్కులు పౌరుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఈస్థితిగతులను కనీసం ఇప్పటికైనా సమీక్షించి, పార్కులనిర్మాణ లక్ష్యాలు ఫలించేలా చెయాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వ శాఖలమీద ఉంది.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

## మామునూర్ విమానాశ్రయానికి మహర్దశ

హైదరాబాద్ తర్వాత పెద్ద నగరం అయిన వరంగల్‌కి సమీపంలో మామునూరు విమానాశ్రయం తిరిగి పునరుద్ధరణ కావడం ప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయలు కేటాయించడంఅభినందనీయం. పూర్వకాలంలో ఈ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాలకు యుద్ధ, సైనిక విమానాలు నడిచాయి. వరంగల్ జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి విమానాశ్రయాన్ని తిరిగి ప్రారంభం చేయాలని ఆయా ప్రభుత్వాల మీద ఒత్తిడి చేస్తున్నారు. ఎట్టకేలకు నిధులు విడుదల చేయడం హర్షదాయకం. భూ సేకరణ పూర్తి చేసి త్వరగా విమానాలు ఎగిరేలా పనులు ప్రారంభం చేయాలి.

-కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో కామన్‌స్కూల్ విధానాన్ని అమలు చేయాలని ప్రముఖ ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని సూచించింది. దీనిఅమలువల్ల విద్యలో చాలా మార్పులతోపాటు వారిలో సాంఘిక అంతరాలు ఉండవు. ప్రైవేటు విద్యా సంస్థల ప్రచారం తగ్గుతుంది. విద్యార్థులు, బోధకుల మధ్యఅన్యోన్యత, శ్రద్ధ, క్రమశిక్షణ పెరుగుతూ ఉన్నత విద్యకి సహకరిస్తుంది. విద్యాశాఖ వీటి అంశాలను పరిశీలించి వాటి అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తే మంచిది.

-బొల్లోజు మేఘనాథం విశాఖపట్నం

## దేశవాళి క్రికెట్ ఆడాలి

ఈ మధ్యకాలంలో ద్వైపాక్షిక సిరీస్‌లో టీంఇండియా కొన్నిదేశాల మీద గెలిచినా, పటిష్ట జట్లపైన ఓడిపోతుంది. ఐపీఎల్‌లో రాణించిన ఆధారంగా భారత్ జాతీయ జట్టులోకి ఎంపిక అవుతున్నారు ఆటగాళ్లు. ఆ తరువాత అంతర్జాతీయ మ్యాచులలో పరుగులు చెయ్యలేక వికెట్లు తీయలేక ఉసూరు మనిపిస్తున్నారు. ఇదివరకు లక్ష్మణ్, సచిన్, ద్రావిడ్ మొదలైనవారు తమకు వీలైనప్పుడల్లాదేశవాళిటోర్నిలైన రంజీ, ఇరానీ, దులీప్, సయ్యిద్ ముస్తాక్, మొదలైన టోర్నీలో ఆడుతూ తమ ఆటను మెరుగు పర్చుకొనేవారు. అందుకే వారు లెజెండ్స్‌గా గుర్తింపు పొంది గొప్పక్రికెటర్లుగా పేరు తెచ్చుకున్నారు. కాబట్టి ఈతరం వారు కూడా దేశవాళి క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడుతూ, తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని అన్ని పిచ్‌ల పైనా ఆడగలగాలి. టీం ఇండియా విజయాలలో తమవంతు పాత్ర పోషించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## భారత్ బాటలో ఇతర దేశాలు

కెనడా తగాదా వల్ల ఒక ప్రతిష్టంభన ఫామ్ అయిన విషయం తెలిసిందే 1984నాటి ఖలిస్థానీభావజలాలు ఇంకా వెంటాడడం చూడొచ్చు. బహుశా ఈ ఖలిస్థాని భావజాలం పెచ్చరిల్లడానికి కారణంఏదైన భారత్‌పట్ల కెనడా అనుసరిస్తున్న విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. జెస్టిన్ ట్రూడో అనుసరిస్తున్న భావజాలలు రాజకీయ పరమైనవి అని గుర్తించాలి అధికారం కోసమేఅమృత్‌సర్ దేవాలయాన్ని కుటుంబంతో సహా దర్శించుకోవడం గమనించాలి. భారత్ ఇవ్వాళ ఎవరు అవును అన్నా కాదు అన్న పసిఫిక్ తీరంలో ఒక నిర్మాణాత్మక శక్తిగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ భావన ఎవరు కొట్టి వేయలేనిది. భారత్‌తో రుసరుసలాడిన మయన్మార్ మాలదీవులు మళ్ళీ మన బాటలోకి వచ్చిన విషయం విదితమే.

-భారత అవినాష్, జనగామ

## ట్రామాకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రహదారులపై నిత్యం ప్రమాదాలు జరిగి పలువురు చనిపోతున్నారు. అధికమంది గాయాలపాలవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ అయిన మొదటి గంటలో వైద్యమందిస్తే ప్రాణాపాయం నుండి తప్పించవచ్చునని, ఇందుకోసం ట్రామాకేర్ కేంద్రాలు దోహదపడతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. వీటి ప్రాముఖ్యాన్ని ప్రభుత్వంగుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఈకేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెరమరుగు అవుతున్న చారిత్రక నిర్మాణాలు

**ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవంలేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వవిభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం.**



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి యేటా నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, రాష్ట్ర పురావస్తు శాఖలకు బాధ్యతలు అప్పగించబడ్డాయి. అవిభక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తుశాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరాన పరివ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకునిపోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజవంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైతానో లేక నాసిక ప్రాంతం అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తు పూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైనబౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మతమై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడంలో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల ఛత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మోన సాక్షి భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషాయిగాం బౌద్ధ స్థూపం,




ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తిజరిగినా, అశోకుని కాలం కన్నాముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్నికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తంభాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికిచెందినదిగా "ధూళికట్టస్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీయకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళాఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూపప్రాధాన్యత స్పష్టమోతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్25వ తేదీన నేల కూల్చబడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకుచెందిన బౌద్ధస్తూపం, కనుమరుగై ఈప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సేనియా వాగు చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన ధూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై ధూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట, మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరిరక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించబడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వవిభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం. •

# 'అపార్'తో ఉపాధ్యాయులపై పని ఒత్తిడి

వాసిలి సురేష్

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు గల విద్యార్థులకు అపార్ నెంబర్లను కేటాయించడం కోసం ఆన్లైన్‌లో వివరాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే విద్యార్థులకుఆధార్ నెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినవిద్యార్థి గుర్తింపు నెంబరు, పెన్ నెంబరు వంటివి కేటాయించినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యార్థికి అపార్ పేరుతో మరో నెంబర్ కేటాయించే కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టడం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అపార్ నెంబర్ల కేటాయింపు కోసం తుది గడువును 2025 మార్చి 31 వరకు ఇవ్వడం జరిగింది. కానీ రాష్ట్ర వ్యాప్తంగా హడావుడి చేస్తూ అపార్ నెంబర్లు అర్జెంటుగా కేటాయించాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌పై అధికారులు తీవ్రమైన ఒత్తిడి తెచ్చి ఆందోళనకు గురిచేస్తున్నారు. విద్యార్థులకు అపార్ నెంబరు ఆన్లైన్లో కేటాయించాలంటే విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రంలో గల వివరాలకు, ఆధార్‌లోఉన్న వివరాలకు, పాఠశాల అడ్మిషన్ రికార్డులో గల వివరాలకు సరిపోవాలి. ఈవిధంగా మూడింటి వివరాలు సరిగ్గా సరిపోతేనే అపార్ నెంబర్లు జనరేట్ అవుతున్నాయి. ఈ మూడింట్లో విద్యార్థుల వివరాలు సరిపోనప్పుడు ఆ విద్యార్థికి ఆన్లైన్లో అపార్ నెంబరు కేటాయింపబడటం సాధ్యం కావడం లేదు. అసలు సమస్య అంతా ఇక్కడే ఏర్పడుతున్నది. ఈ సమస్యలను ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సరిదిద్దవలసిన రాష్ట్ర విద్యాశాఖ ఆ పని చేయకుండా కిందిస్థాయి మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పై ఒత్తిడి తెస్తున్నది. దీంతో ఉపాధ్యాయులు బోధనా సమయాన్ని వీటికోసం వెచ్చించడంతో విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడుతున్నది. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్‌లో ఉన్న తప్పులను సరి చేసుకు రమ్మని వారిపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులుమొదలవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ పనుల్లో తీరిక లేకుండా ఉన్నారు.




ఫలితంగా విద్యార్థులు తరగతి బోధనకు దూరమై గ్రామ సచివాలయాలు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులను కూడా పాఠశాలలు నుంచి సచివాలయాలకు వెళ్లి పుట్టిన రోజు ధృవపత్రాలు వచ్చే విధంగా చూసేబాధ్యతను విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై పెట్టారు. ఒకవైపు పదవ తరగతి పరీక్షల నామినల్ రోల్స్ తయారీలో ప్రధానోపాధ్యాయులు బిజీగా ఉన్నారు. మరోవైపు అపార్‌తో అపారమైన లాభాలు ఉన్నాయని అధికారులు చెబుతుండటంతో రాత్రి పగలు తేడా లేకుండా అదే పనిగా పనిచేస్తున్నారు. ఇవేవీ పట్టించుకోని జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రధానోపాధ్యాయులతో నూ, మండల విద్యాశాఖ అధికారులతోను వెబెక్స్ మీటింగులు పెట్టి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుపై తీవ్ర ఒత్తిడి చేయడం జరుగుతున్నది. ఇదంతా విద్యాబోధనకు ఆటంకంగా మారింది. దీన్ని తగ్గించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేయడం జరుగు తున్నది. ఒకవైపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బోధనేతర పనులను ఉపాధ్యాయులకు అప్ప చెప్పమని చెబుతున్నా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటువంటి బోధనేతర పనులు ఉపాధ్యాయులకు అప్పగించడం జరుగుతూనేఉంది. ప్రస్తుత నియమ నిబంధనల ప్రకారం ముందుగా జనన ధ్రువపత్రంలో గల తప్పులను సరి చేయడానికి ఆయా విద్యార్థులు గ్రామ సచివాలయంలో నాన్‌అవైలబిలిటీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. దానిని మండల స్థాయిలో తహసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డిఓ అనుమతి ఇవ్వాలి. తదుపరి సరిచేయబడిన జనన ధ్రువపత్రం గ్రామ సచివాలయంలో పొందడం జరుగుతుంది. దీని ఆధారంగా ఆధార్‌లోని తప్పులను సరి చేయడం జరుగుతుంది. ఇదంతా జరగడానికి 1520 రోజుల కాలం పడుతుంది. ఈ రెండింటి ఆధారంగా పాఠశాల రికార్డులను సరిచేసి అపార్ నెంబర్ పొందవచ్చు. అదే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సులభతరమైన మార్పులు చేసి ఉంటే విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఈ శ్రమ ఉండేది కాదు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కింది స్థాయి సమస్యలను పరిశీలించి, తరగతి బోధనకు ఆటంకంలేని విధంగా తగు చర్యలు తీసుకోవాలి. •

# పారిశుధ్య సంక్షోభంలో ప్రపంచ ప్రజానీకం

ఐ.ప్రసాదరావు

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 2013 నుంచి ప్రపంచ వ్యాప్తంగా " ప్రపంచ టాయిలెట్ దినోత్సవం" జరుపుతున్నా నేటికీ ప్రపంచంలో 3.5 బిలియన్ల ప్రజలకు పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొనవచ్చు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచంలో ఉన్న ప్రతీ ఒక్కరికి 2030 నాటికి మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ధృడ సంకల్పంతో ముందుకు వెళుతున్నా, నేటికీ అనేక దేశాలు, ప్రాంతాలు సరైన టాయిలెట్, మంచినీరు సదుపాయాలు లేక ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, బాలికలు తీవ్రమైన మానసిక, ఆరోగ్య, సామాజిక సమస్యలతో సతమతమవుతున్నారు. కలరా, టైఫాయిడ్, శిశుమరణాలు, పోషకాహారలోపం, దీర్ఘకాలిక రోగాలతో సతమతమవుతున్నారు. చదువులలో ( స్టడీ), పని ప్రాంతాల్లో గౌరవంగా లేకపోవడంతో సామాజిక, ఆరోగ్య ఇబ్బందులు పడుతున్నారు. అనేక పాఠశాలలు, పరిశ్రమల్లో సరైన టాయిలెట్ సదుపాయాలు, మంచినీటి సౌకర్యం లేకపోవడంగమనార్హం. మనదేశంతో పాటు, ఆఫ్రికా దేశాలలో అత్యధికంగా సరైన పారిశుధ్య సౌకర్యాలు, మంచినీటి సరఫరా లేకపోవడంతో పలు ఆరోగ్యసామాజిక ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దేశాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 419 మిలియన్ల జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు అని, సుమారు 2.2 బిలియన్ల ప్రజలకు మంచినీటి సౌకర్యం లేదు అని, 115 మిలియన్ల మంది సర్ఫేస్ వాటర్ తాగుతున్నారని చెబుతున్నాయి. సుమారు 2బిలియన్ల ప్రజలకు కనీస ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో లేవు అని వీరిలో 653 మిలియన్ల జనాభాకు కనీసం ఈ ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అనే పదం కూడా తెలియదు అంటే విస్తుపోయే పరిస్థితి నెలకొంది. సరైన మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలు లేకపోవడంతో ప్రతీ రోజూ 1000 వెయ్యి మంది పిల్లలు ఐదు సంవత్సరాల లోపు వారు మరణిస్తున్నారు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఎంత బాధాకరమైన విషయం. ప్రపంచ దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా సహకరించి కనీసం మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తే ప్రతీసంవత్సరం 1.4 మిలియన్ల జనాభాను సజీవులుగా చేయవచ్చు. ఇకనైనా సర్వ మానవాళి శ్రేయస్సు దృష్ట్యా ఆధిపత్య ధోరణి, ఆక్రమణలు, యుద్ధ కాంక్షలు వీడి, సమస్యలతో బాధపడేవారికి చేయూత నిచ్చేపనిలో పడాలని ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ఆశిద్దాం. ఈ 2024ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని 'ఏ ప్లేస్ ఫర్ పీస్' అనే థీమ్‌తో జరుపుతున్న సమయంలో రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్ పాలస్తీనా గాజా యుద్ధం ముగించాలని ఆశిద్దాం. ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు వలన, ఘర్షణలు వలన, ప్రకృతి వైపరీత్యాల వల్ల, భూకంపాలు సునామీలు వలన, వాతావరణ మార్పులు వలన కూడా సరైన మంచినీరు మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడం జరుగుతుంది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి తదితర అంతర్జాతీయ సంస్థలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో నైజర్, సౌత్ సుడాన్, ఆఫ్రికా దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో అత్యంత వెనుకబడిన దేశాలుగా నమోదు అయ్యాయి. ఇక ప్రపంచంలోనే క్లీన్ టాయిలెట్ కలిగిన దేశంగా జపాన్ అవతరించింది. డెన్మార్క్, బ్రిటన్, ఫిన్లాండ్, స్వీడన్ వంటి దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో మొదటి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక భారతదేశంలో 2019-21 నివేదిక ప్రకారం 69.3 శాతం మందికి మరుగుదొడ్ల సౌకర్యాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నేటికీ 19.4శాతం మంది మనదేశంలో బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. దాదాపు సగం మంది గ్రామ జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నట్లు సమాచారం. నేటికీ పట్టణ, నగర ప్రాంతాల ప్రజల్లో 6 శాతం మంది బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. 2014 అక్టోబర్ 2వ తేదీన దేశ వ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్ మిషన్' ప్రారంభించినా నేటికీ అందరికీ టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులోకి రాలేదు. 80మిలియన్ల టాయిలెట్ సౌకర్యాలు నిర్మించారు. 419జిల్లాలను " ఫ్రీ ఫ్రం ఓపెన్ డిఫికేషన్'గా ప్రకటించారు. 71శాతం వరకు మరుగుదొడ్ల సౌకర్యాలు లభించినట్లు సమాచారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తగిన నిధులు మంజూరు చేయాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థ, ఆరోగ్య, విద్యా, మున్సిపల్, నగర తదితర శాఖలకు మంచినీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి సదుపాయాలకు తగిన నిధులు విడుదల చేయాలి. అదే సమయంలో పని ప్రదేశాల్లో కూడా ఈ వసతులు ఏర్పాటు చేయాలి. కార్మికశాఖ తగిన పర్యవేక్షణ చేయాలి. సామాజిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. ఎకో ఫ్రెండ్లీ, విఐపి వంటి టాయిలెట్ నిర్మాణాలతో మరెంతో ముందుకు సాగాలి. ముఖ్యంగా ప్రజలు, పౌర సమాజం అవగాహన కలిగిఉండాలి. మనదేశంలో కేరళ, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం, లక్షద్వీప్ వంటి రాష్ట్రాల్లో 100 వంద శాతం మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించి దేశంలోనే ముందు వరుసలో ఉండుట అభినందనీయం. ఇక స్వచ్ఛ ఆంధ్ర, తెలంగాణ అని మన తెలుగు రాష్ట్రాలు కార్యక్రమాలు చేపట్టారు. నాడు నేడు వంటి పథకాలు అమలు ద్వారా ముఖ్యంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్ సౌకర్యాలు, మంచినీటి సౌకర్యాలు, అందుబాటులోకి వచ్చాయి. ఇంకా ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ప్రపంచ ప్రజలందరికీ ప్రాథమిక హక్కుగా మరుగుదొడ్లు, మంచినీరు, శానిటేషన్ ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి అన్ని సంస్థలూ, మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుకుందాం. మనదేశం త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఆవిర్భావించాలన్నా అందరికీ టాయిలెట్, మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవడంతోపాటు వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారానే సాధ్యం అవుతుంది అని గ్రహించాలి. •



05ATP18_05ATP18.qxd 18-11-2024 PM 11:05 Page 1



## పేదలకు 3 సెంట్ల స్థలం ఇవ్వాలి




కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

పేదలకు గ్రామాల్లో 3 సెంట్ల స్థలం ప్రభుత్వం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి విటి రామాంజినేయులు, సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్యలు డిమాండ్ చేశారు. తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వారు గ్రామ సచివాలయంలో వినతిపత్రాలను అందచేశారు. అదేవిధంగా మండలంలోని గన్నెవారిపల్లి, ఆలూరులో గ్రామాల్లో సైతం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సచివాలయాల్లో వినతిపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు ఓబులేసు, కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్.గోపాలకృష్ణ, నాయకులు ఎర్రప్ప, నాగార్జున, సురేష్, మహిళా నాయకులు భవానీ, మునెమ్మ, లక్ష్మీదేవి, రామలక్ష్మమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకనకదాసు జయంతి వేడుకలు



కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు తాడిపత్రి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధిఆకరి రవికుమార్‌నాయుడు ఆధ్వర్యంలో శ్రీకనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్ట్ ప్రధానోపాధ్యాయులు జి.ఆదినారాయణస్వామి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ లెక్చరర్ కె.నాగరాజు, హిస్టరీ లెక్చరర్ ఎస్. రామాంజినేయులు, రిటైర్ట్ ఉపాధ్యాయులు ఎస్.వీరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రముఖ కవిగా, సంఘసంస్కర్తగా కనకదాసు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం

**పుట్లూరు, నవంబర్ 18 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కార్తీకమాసం మూడవ సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 57 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఏపి స్టేట్ ఖాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

**యాడికి, నవంబర్ 18 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

ఏపి స్టేట్ ఖాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని చేనేత కుటుంబానికి చెందిన గుండా నాగరాజు కుటుంబం అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ సంస్థల సమాఖ్య సెక్రటరీ గుండా నారాయణస్వామి తమ ఫెడరేషన్ అధ్యక్షులు ఇ.రఘునాథ్, కమిటీ సభ్యుల సహకారంతో ఆ కుటుంబానికి కెవిఐసి విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ సంస్థ సెక్రటరీలు లింగం చంద్రశేఖర్, మురళి, గుండా ఓబులేసు, చింతా తిరుమలేష్, గుండా లక్ష్మినారాయణ, గుద్దేటి రామప్ప, గుద్దేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**తాడిపత్రిరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త**



వాహనాల లైసెన్స్‌ను పరిశీలిస్తున్న సిఐ

మండలంలోని బుగ్గ-తాడిపత్రిరోడ్డులో సోమవారం రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ఓవర్‌స్పీడ్ వెళుతున్న, ఓవర్‌లోడ్‌తో వెళుతున్న 19 వాహనాలకు 15,315 రూపాయల జరిమానా విధించారు. ఆయా వాహనాల డ్రైవర్లు, యజమానులకు మోటర్‌వాహనాల చట్టం ప్రకారం సిఐ అవగాహన కల్పించారు.

## పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు



ఆధార్ అప్‌డేట్ చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, నవంబర్ 18 ప్రభాతవార్త**

పాఠశాలల్లో విద్యార్థులకు ఆపార్ ఐడి క్రియేట్ చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ఆధార్ కార్డులో ఇంటి పేరు, పుట్టినతేదీ, తదితర తప్పులు వున్నందున వారు ఇబ్బందులు ఎదుర్కోకుండా మండల అధికారులు పుట్లూరు ఆదర్శ పాఠశాల, కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 18 నుండి 23వతేదీ వరకు ఆధార్‌లో మార్పులు చేసేందుకు సిబ్బందిని నియమించి విద్యార్థులకు సేవలను అందించారు. ఆధార్ ప్రక్రియను తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఒ అలివేలమ్మ, ఎంఇఒ శ్రీదేవిలు పర్యవేక్షించారు.

## పాఠశాల పనివేళల పెంపు ప్రయోగం ఆపండి



మాట్లాడుతున్న ఎస్‌టియు నేతలు

**నంబులపూలకుంట, నవంబర్ 18 ప్రభాతవార్త**

ప్రభుత్వ ప్రయోగాత్మకంగా చేపట్టిన పాఠశాలల పనివేళల పెంపు నిర్ణయాన్ని పున: సమీక్షించి ఉత్తర్వులను రద్దు చేయానలి ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలు హై స్కూల్ ప్లస్ పాఠశాల పనివేళల్లో మార్పు చేస్తూ సాయంత్రం 5 గంటల వరకు పాఠశాల పనివేళలను పొడిగించాలన్న ఉద్దేశ్యంతో పైలెట్ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఈ కొత్త పనివేళలను కొనసాగించాలని నిర్ణయించారని, రాష్ట్రోపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజినేయులు యాదవ్ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రం అమలు చేయని ఈ సరికొత్త పనికి పనివేళల మార్పు ప్రయోగం ఇక్కడ అమలు చేయడం సమంజసం లేదని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో మురళీ, శివయ్య, గోవర్దన్‌రెడ్డి, రహీం, వెంకటరమణారెడ్డి, రామ్మోహన్, లాలు సాబ్, షఫీ, ముషీర్ అహ్మద్,సుదర్శన్ గోపాల్,జ్యోతి, వరలక్ష్మి,జయశ్రీ పాల్గొన్నారు.

## ఏసి మరమ్మతుపై శిక్షణా తరగతులు

**యాడికి, నవంబర్ 18 ప్రభాతవార్త**



శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యా సంస్థలో సోమవారం విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఏసి మరమ్మతు, నిర్వహణ తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. కెవిఐసి విజయవాడ సహకారంతో ఈ శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఆర్ఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ గ్రామోద్యోగ్ వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా యువతకు నైపుణ్యాలను కల్పించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ పొందిన వారికి ధృవపత్రం టూల్ కిట్ అందచేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ఎల్ మూర్తి, ఎస్‌బిఐ మేనేజర్ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు మేనేజర్ మధుసూదన్‌నాయుడు, ఐడిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ కృష్ణారెడ్డి, విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, రామిరెడ్డి, మురళి, ఓబులేసు, తిరుమలేష్, గుండా లక్ష్మినారాయణ, మాస్టర్ జిలాన్ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి

**తలుపుల, నవంబర్ 18, ప్రభాతవార్త.**

సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలతో పాటు పక్క గృహాలు మంజూరు చేయాలని, మండల పరిధిలోని కుర్లి సచివాలయం సచివాలయం ముందర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ పాల్గొన్నారు. గ్రామాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ హాయంలో ఒక్క సెంటు కూడా ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం లోనైనా పేదలకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు.

## పేదలకు వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలి

**ముదిగుబ్బ, నవంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలను ఏర్పాటు చేయాలని మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు చల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇవ్వకుండా కేవలం రాజకీయ అండదండలు వున్న వారికే ఇంటి స్థలాలు పంపిణీ చేశారని మండలంలో నిరుపేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్‌ను డిమాండ్ చేశారు. కస్తూరిబాకాలనీలో ఫేక్ పట్టాలు సృష్టించి గత ప్రభుత్వంలో అవినీతి వలలో చిక్కుకుని సస్పెండ్ అయిన తహశీల్దార్ నేటికి కూడా ఫేక్ పట్టాలు ఇస్తూ పబ్బం గడుపుతున్నారని ఆ తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో ఆర్టీసి కండక్టర్ మృతి

**ముదిగుబ్బ, నవంబర్ 18 ప్రభాతవార్త**

ముదిగుబ్బ పాతూరుకు చెందిన ఆర్టీకి కండక్టర్ గురుప్రసాద్ (బాబ్జీ)(52) మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. గురుప్రసాద్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఇతను ధర్మవరం ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహించేవారు. ఇతను గత కొంతకాలం నుండి క్యాన్సర్‌తో బాధపడుతుండేవాడని బంధువులు తెలిపారు. గత 15 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందగా అతని మృతదేహాన్ని ముదిగుబ్బకు తరలించి సోమవారం అంత్యక్రియలు జరిపారు.

## పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

**యాడికి, నవంబర్ 18 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ పెంచిన నిత్యావసర ధరలతో పాటు పిల్లలు, దళితులపై జరుగుతున్న అత్యాచారాలను నిలువరించేలా తగు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఉచిత ఇసుకను అమలు చేయాలని, జమిలీ ఎన్నికలకు తాము వ్యతిరేకమని, వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బషీర్‌అహ్మద్, చిన్న సంజీవులు, శ్రీనివాసులు, సోమశేఖర్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో 3 సెంట్ల స్థలం కేటాయించాలి

**పుట్లూరు, నవంబర్ 18 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న నాయకులు

అర్హులైన నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్ల స్థలం కేటాయించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఏపి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా డిప్యూటి జనరల్ సెక్రటరీ డి.పెద్దయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇస్తామని ఇంకా నిర్మాణానికి 4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందని కావునా ఇసుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా 5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెద్దిరాజు, సిపిఐ శాఖ కార్యదర్శులు పెద్దన్న, ఓబుల్‌పతి, బాలు, రామాంజి, నారాయణ, సురేంద్ర, నపిడి నారాయణ, దేవుడు, బాలరంగప్ప, లలిత, మౌనిక, కుమారి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి



డీటికి వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 18, ప్రభాతవార్త**

అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి చలపతి ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలు కార్యాలయం ముందు భైఠాయించి నిరసన తెలియచేశారు. అర్హులైన వారికి మూడు సెంట్లు స్థలం మంజూరు చేయాలన్నారు. నిర్మాణానికి కొక్కో ఇంటి నిర్మాణానకి ఏపి హౌసింగ్ స్కీమ్ ద్వారా రూ 5 లక్షలు ఇవ్వాలన్నారు. గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను ఉచితంగా రిజిస్టర్ చేయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనతంరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూల శ్రీనివాసులు, సుధాకర్, రత్న, గంగులప్ప, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం



బిక్షలో పాల్గొన్న మాలదారులు

**ఓడిచెరువు, నవంబర్18, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానంలో సోమవారం మూడో రోజు పవన్ కుమార్ సహకారంతో అయ్యప్పస్వామి మాలాధారణ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కుమార్ (పెట్రోల్ బంక్)పుట్టినరోజు సందర్భంగా ప్రతి యేటా నవంబర్ 18 వతేదిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానంలో భక్తులకు అన్నదానం భిక్ష ఏర్పాటు చేస్తున్నారన్నారు. అన్నదాత పవన్ కుమార్ కు ఆయన కుటుంబ సభ్యులకు అయ్యప్ప కరుణ,కటాక్షములు కలగాలని ఆకాంక్షించారు.

## ఇంటిపట్టాల మంజూరుకోసం సీపీఐ ధర్నా

**నల్లమాడ నవంబర్ 17 ప్రభాతవార్త,**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరుచేయాలని మండల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అర్హులకు కాకుండ అనర్హులకు ఇంటి పట్టాలు మంజూరు చేశారని, వాటిని వెంటనే రద్దు చేసి అర్హులైన నిరుపేదలకు ఇంటిపట్టాలు మంజూరు చేసి ప్రభుత్వ పక్కాగృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ రంగనాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటరమణ,రమణ, ఆదిలక్ష్మి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివి పాఠశాలను సందర్శన

**తనకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త:**



భోజనం పరిశీలిస్తున్న చెరుకూరి గంగులయ్య

తనకల్లు మండలంలోని మార్పులు వాండ్లపల్లికి చెందిన ఎస్సీ,ఎస్టీ మానిటింగ్ కమిటి సభ్యులు చెరుకూరి గంగులయ్య కెజిబివి పాఠశాలను సందర్శించారు. పాఠశాల యందు బాలికల సంఖ్య మొత్తం 272 మంది సోమవారం హాజరయ్యారు. 233 మంది పిల్లలు, మిగతా 39మంది పిల్లలు విషయం ఏంటి అని అడగగా ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి వెళ్లారని చెప్పారు. మధ్యాహ్నం మెను కూడా కరెక్టుగా వడ్డించడం జరిగిందని, మరి ముఖ్యంగా ఆ పాఠశాల ఊరికి దూరంలో అడవిలో ఉన్నది రోడ్డు లేదు, లైట్లు లేవు, కాంపౌండ్ ఎక్స్టెండ్ జరగాలి, హాట్ వాటర్ కావాలని పిల్లలు అడిగారు. డిసెంబర్లోగా కలెక్టర్‌తో జరిగే రివ్యూ మీటింగ్‌లో మీకు కావలసిన సౌకర్యములు అడుగుతానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాయింట్ సెక్రెటరీ గొల్లపల్లి నాగేంద్ర, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటిరింగ్ కమిటి సభ్యులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా ఛైర్మన్ చెరుకూరి గంగులయ్య పాల్గొన్నారు.

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

**పెద్దపప్పూరు, నవంబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

## పాఠశాలల పనివేళల మార్పు తగదు

**యాడికి, నవంబర్ 18 ప్రభాతవార్త**

ఉన్నత పాఠశాలల పనివేళల మార్పు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒకన గంట పొడిస్తూ ఈ నెల 20నుండి 30 తేదీ వరకు పైలెట్ ప్రాజెక్ట్‌గా కొనసాగిస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని ఏపిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ శ్రీనివాస్‌యాదవ్ సోమవారంన పత్రికాముఖంగా తీవ్రంగా ఖండించారు. పనివేళల్లో 5 గంటల వరకు పొడిగించడం వల్ల సుదూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బందులు పడతారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించి ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని ఏపిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జయప్రసాద్‌రావు, రబిరసూల్, కార్యవర్గసభ్యులు జి.విశ్వనాథ్, ఆంజనేయులు, చంద్రశేఖర్, బండి రామాంజినేయులు, రాజారెడ్డి, రవి, తదితరులు కోరారు.

## మున్సిపల్ ఆర్‌డిని కలిసిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**




అనంతపురం జిల్లాలోని మున్సిపాలిటీ రీజనల్ కార్యాలయంలో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్, అప్లికేట్ కమీషనర్ విశ్వనాథంను సోమవారం ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పిఎం రామాంజినేయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదిగ మహాశక్తి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డబ్బే రవి, ఎంఇఎఫ్ నాయకులు రాజా పాల్గొన్నారు.

రీజనల్ డైరెక్టర్‌కు పుష్పగుచ్చం ← అందచేస్తున్న దృశ్యం

## బంగారు గొలుసు రికవరీ

- బాధితులకు అప్పగింత - సిఐ





వివరాలు వెల్లడిస్తున్న సిఐ సత్యబాబు

◄ రికవరీ చేసిన బంగారు గొలుసు

**యల్లనూరు, నవంబర్ 18 ప్రభాతవార్త**

మూడు నెలల క్రితం 2.10 లక్షల రూపాయల విలువైన బంగారు గొలుసు అపహరణకు గురికాగా పోలీసులు రికవరీ చేసి బాధితులకు ఆ బంగారు గొలుసును అప్పగించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సత్యబాబు వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన చిత్తూరు నాగయ్య భార్య కూరగాయలు విక్రయించి తిరిగి ఇంటికి వచ్చే సమయానికి ఇంటిలో బీరువా తెరిచి అందులో వున్న బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. దీంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టగా కన్న కొడుకు శంకర్ గొలుసు చోరీ చేసినట్లు తేలిందన్నారు. దీంతో అతన్ని అరెస్ట్ చేసి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐశ్రీరామ్‌ప్రసాద్, ఎఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది బాలరాజు, అంకులప్పా పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పోటీలు



విద్యార్థులకు కోకో పోటీలు నిర్వహిస్తున్న గ్రంథాల అధికారి, పీడి

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 18, ప్రభాతవార్త**

57వ జాతీయ గ్రంథాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. గ్రంథాల అధికారి రాజాబాబు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి పర్యవేక్షణలో పిజికల్ డైరెక్టర్ గోపినాథ్ విద్యార్థినివిద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ రేస్, కోకో, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గ్రంథాల ముగింపు ఉత్సవాల్లో బహుమతులు అందచేయనున్నట్లు గ్రంథాల అధికారి రాజబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నవంబర్ 14 నుంచి శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనం, ఇతర అంశాలపై విద్యార్థులకు, సందర్శకులకు అవగాహన కలిగించినట్లు ఆయన తెలిపారు.

## గ్రంథాలయం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**నల్లమాడ నవంబర్ 18 ప్రభాతవార్త,**

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 14నుంచి జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని శకుంతలబాయి తెలిపారు. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి, గ్రంథాలయంలో ఏలాంటి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయో, వాటి ఉపయోగాలు, కాంపిటీషన్ బుక్స్ మొదలగు వాటి గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఈ నెల 20న బహుమతులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**పెద్దవడుగూరు, నవంబర్ 18 ప్రభాతవార్త**




సచివాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

మండలంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలం లోని కిష్టిపాడు గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వి.వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇస్తామని ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందని కావునా ఇసుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా 5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, తాడిపత్రి రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు ఆదినారాయణ, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు హుస్సేన్‌పీరా, రంగనాయకులు, అల్లాబకాష్, శేష్‌గోపాల్, సుధాకర్‌గౌడ్, మల్లికార్జున, రామాంజినేయులు, చింతా వెంకటేష్, దాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆటల పోటీలు

**గాండ్లపెంట నవంబర్ 18 ప్రభాతవార్త:**

మండలంలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలను మరియు గ్రంథాలయ శాఖ వారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయులకు పోలీసులకు ఉచితంగా హెల్మెట్ అందజేసిన డిఎస్పి

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



హెల్మెట్లను అందజేస్తున్న డిఎస్పీ

మండల పరిధిలో పని చేస్తున్న పాత్రికేయులకు, పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న పోలీసులకు సోమవారం ఉచితంగా హెల్మెట్లు, ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. పాత్రికేయులు, పోలీసులు విధి నిర్వహణలో భాగంగా, హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, ఒకసారి హెల్మెట్ లేకున్నా, వృత్తి నిర్వహణలో వెళ్లడం జరుగుతుందని, అలా కాకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, విధి నిర్వహణలో భాగస్వాములు కావాలని అన్నారు. అలాగే పోలీసులు పాత్రికేయులు, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంలో ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు గ్రామంలోని, ప్రధాన రహదారి గుండా ద్విచక్ర వాహనంలో వెళ్లారు. ఎస్సై సత్యనారాయణ, తన సొంత ఖర్చులతో పాత్రికేయులకు, పోలీసులకు హెల్మెట్‌లు అందించడంతో డిఎస్పీ శ్రీనివాసులు, రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఎస్ఐ సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాత్రికేయులు పాల్గొన్నారు.



హెల్మెట్లను ధరించిన పోలీసులు, పాత్రికేయులు

## ఏరులై పారుతున్న కర్ణాటక మద్యం

అగళి, నవంబర్ 18 ప్రభాతవార్త

అగళి మండలంలో కర్ణాటక మద్యాన్ని విచ్చల విడిగా అమ్ముతున్నారు. కర్ణాటక మద్యం ఏరులై పారుతున్నా పట్టించుకునే వారే లేరు. అగళి మండలం పూర్తికర్ణాటక సరిహద్దుప్రాంతంలో ఉన్నందున మండల కేంద్రానికి అగళి మండలానికి ఒకటి రెండు కిలోమీటర్ల దూరంలోనే కర్ణాటక మద్యం షాపులుఉన్నాయి. కార్తేపల్లి, వసహళ్లి,తిమ్మసాగర, బడవనపల్లి, రొంటువల, వసికెర తదితర ప్రాంతాల నుంచి కర్ణాటక మద్యాన్ని తెచ్చి మండలంలో పదుల సంఖ్యల గ్రామల్లో అమ్ముతున్నా పట్టించుకునే వారే లేరని విమర్శలు ఉన్నాయి. కావున సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులుచొరవ తీసుకుని కర్ణాటక మద్యాన్ని అరికట్టాలను ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి

### - కనకదాసు జయంతిలో పాల్గొన్న జడ్పిటిసి

అగళి, నవంబర్ 18 ప్రభాతవార్త



కనకదాసు జయంతి వేడుకల్లో జడ్పిటిసి

కనకదాసు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్యారగొండన పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదాసు విగ్రహానికి రంగురంగు పూలతో అలంకరించారు. పెద్ద ఎత్తున మహిళలు కనకదాసుకు హారతులు పట్టారు. గ్యారగొండనపల్లి నుంచి అగళి పుర వీధుల వరకు కనకదాసు చిత్రపటాన్ని పట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. వారి కుల వృత్తి అయిన కంబళిని ధరించి డప్పులు వాయించారు. మహిళలు సైతం కనకజయంతి వేడుకల్లో అగళి పుర వీధుల్లో నృత్యాలు చేశారు. జడ్పిటిసి ఉమేష్ వేడుకల్లో పాల్గొని కనకదాసుకు పూజలు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం అభిషేకం, మంగళహారతితోపాటు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. కనకదాసు జయంతి వేడుకలకు మండల వ్యాప్తంగా ఉన్న కురుబ సోదరులు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

రామగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త



విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలోభాగంగా రామగిరి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలోస్థానిక కస్తూర్బా బాలికల పాఠశాల, ఏపి మోడల్ స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు మొబైల్‌ఫోన్-నేటి సమాజంలో పిల్లలపై అవి చూపే ప్రభావాలు అను అంశంపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, సేవ్ ఎర్త్, సేవ్ ఎన్విరాన్‌మెంట్‌పై మీకు నచ్చిన చిత్రలేఖనం అను అంశము మీద చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం లాంటి పోటీలు నిర్వహించి, వాటిలో పిల్లల ప్రతిభను గుర్తించి వారికి బహుమతులు అందించి ప్రోత్సహించడం చాలా గొప్ప విషయం అని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో లేఖన శక్తి, సృజనాత్మకత పెంపొందుతుంది అని, ఆలోచన సామర్థ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. బాల్య దశ నుంచి విద్యార్థులను ఇలాంటి పోటీలలో పాల్గొనుటకు ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేష్, కెజిబివి మోడల్ స్కూల్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, రామాంజినేయులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి

### - 5వ రోజు చిత్రలేఖన పోటీలు

ధర్మవరం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త



చిత్రలేఖనం పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

జాతీయ నాయకులను అందరూ ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని గ్రంథాలయ అధికారిని సౌభాగ్యవతి అంజలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ నగర్‌లో గల ప్రధాన గ్రంథాలయ శాఖలో ఈ నెల 14వ తేది నుంచి 20వ తేది వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 5వ రోజు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రదీప్ హాజరు కావడం జరిగింది. ఈ చిత్రలేఖన పోటీలకు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకను వెలికి తీయండి తీసేందుకే ఈ చిత్రలేఖనం పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణనాయక్, గంగాధర్‌లతోపాటు రాజారెడ్డి, కేశవ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఈనెల 26వ తేదీ లోపు ఓపెన్ స్కూల్ తత్కాల్ అడ్మిషన్ చేసుకోండి

కొత్తచెరువు నవంబర్ 18 ప్రభాతవార్త

సార్వత్రిక విద్యాపీఠం.. 2024 25 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ స్కూల్ ప్రవేశం కొరకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 26వ తేదీ లోపు తత్కాల్ లో అడ్మిషన్ చేసుకోవాలని సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి జి కిష్టప్ప తెలిపారు 14 సంవత్సరాలు పైబడిన అర్హులైన అభ్యర్థులు ఓపెన్ స్కూల్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో కనకదాసు జయంతి



కనకదాసు విగ్రహానికి జోతులు, బోనాలతో వెళ్తున్న మహిళలు

రామగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల్లో భక్తకనకదాసు జయంతి వేడుకలను కురుబ సోదరులు సోమవారం ఘనంగా నిర్వహించారు. శేషంపల్లి గ్రామంలో జ్యోతులు, బోనాలతో కనకదాసు విగ్రహం వద్దకు వెళ్లి ప్రదర్శనలు చేశారు. అనంతరం గురవయ్య పాటలు, నృత్యాలతో ఆనందోత్సవాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. అదే విధంగా పోలేపల్లి గ్రామంలో కనకదాసు జయంతి వేడుకలు జరుపుకున్నారు. కురుబ సోదరులు గల గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతపురంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కనకదాసు జయంతి వేడుకలకు కురుబలు తరలివెళ్లారు.

## పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అయిదవ రోజు స్థానిక జిల్లా పరిషత్ స్కూల్‌లో విద్యార్థులకు డిజిటల్ గ్రంథాలయాల వల్ల ఉపయోగాలు, చదవడం మాకిష్టం అనే అంశంపై వ్యాసరచన పోటీలు అలాగే వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు, సోమవారం, నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి, జయరాం మాట్లాడుతూ.. ఈపోటీలలో గెలుపొందిన వారికి వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతుల ప్రధానం ఉంటుందని గ్రంథాలయ అధికారి జయరాం అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం ఓబులమ్మ, ఉపాధ్యాయులు నల్లప్ప విద్యార్థులు నాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 192 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం-వ్యక్తి అరెస్టు

### -విడపనకల్లు మండలం డోనేకల్లులో దాడులు

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



దాడుల్లో పట్టుబడిన కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని విడపనకల్లు మండలం డోనేకల్లు గ్రామంలో సోమవారం అనంతపురం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఉరవకొండ ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఎస్.ఆదినారాయణ అనే వ్యక్తిని అరెస్టుచేసి అతనివద్ద నుండి 192 హైవార్డ్సు చేర్స్ విస్కీ కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర తెలిపారు. సోమవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో ఆయన దాడుల వివరాలను వెల్లడించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామి ఆదేశాల మేరకు నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



కనకదాసు చిత్రపటాన్ని ఊరేగిస్తున్న కురుబలు

కురుబల ఆరాధ్య దైవం, ప్రముఖ వాగ్గేయకారుడు భక్త కనకదాసు జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. కనకదాసు చిత్రపటాన్ని అందంగా ముస్తాబు చేసిన ట్రాక్టర్‌లో కొలువుదీర్చి డప్పు వాయిద్యాల నడుమ గుంతకల్లు రోడ్డులోని కురుబ సంఘం కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రధాన వీధుల గుండా క్లాక్ టవర్, పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ భక్త కననదాసు యుగ పురుషుడని ఊరూరా తిరుగుతూ తన కీర్తనల ద్వారా అందరికీ దశ, దిశ నిర్దేశం చేశారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు ఆకుకూర నాగరాజు, చేజాల ప్రభాకర్, కిలారి శ్రీనివాసులు, ఉద్దుల చిన్నభీమా, చేజాల నాగరాజు, పూజారి బసవరాజు, లక్ష్మన్న, గొరవ లేపాక్షి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతులను మెరుగుపర్చండి

### -వసతిగృహాల సందర్శనలో జనసేన మండల అధ్యక్షుడు చంద్రశేఖర్

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక వసతులను మెరుగుపర్చాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ కోరారు. హాస్టళ్ల సందర్శనలో భాగంగా సోమవారం జనసేన నాయకుల బృందం పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందుగల సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని సందర్శించారు. భవనం స్థితిగతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో 16 సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని అందులో 1,270 మందికిపైగా విద్యార్థులు ఉంటున్నారని అయితే అనేక వసతిగృహాల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించినపుడే వారు బాగా చదువుకోవడానికి వీలుంటుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, టాయిలెట్ల సమస్యలను యుద్ధ ప్రతిపదికన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మణికుమార్, మల్లికార్జున, వంశీ, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంతో బాధితులకు భరోసా -జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త



బాధితుల సమస్య వింటున్న ఎస్పీ రత్న

గ్రీవెన్స్ లో అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రత్న పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ సమస్యలతో జిల్లాల నలుమూలల నుంచి హాజరైన ప్రజల నుంచి 50 పిటిషన్లను స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ.. సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, భూతగాదాలు, ఆన్లైన్ మోసాలు, కుటుంబ సమస్యలు తదితర అంశాలపై 50 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ డిఎస్పి విజయ్ కుమార్ , లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్. సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించండి

### - పుట్టపర్తి వీధుల్లో మాజీ మంత్రి పల్లె మార్నింగ్ వాక్

పుట్టపర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త



పుట్టపర్తి వీధుల్లో పర్యటిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

భగవాన్ శ్రీ సత్య సాయి జయంత్యుత్సవాల సందర్భంగా పుట్టపర్తికి విచ్చేసే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధికారులను కోరారు. పుట్టపర్తిలో సోమవారం ఉదయాన్నే మార్నింగ్ వాక్ నిర్వహించిన ఆయన... అధికారులతో కలసి పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. వీధుల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి పోలీస్ అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి డిఎస్పీ విజయ కుమార్ కు సూచించారు . పట్టణంలో గుర్తించిన ప్రాంతాల్లో మరుగుదొడ్లు ను ఏర్పాటు చేసి శుభ్రంగా ఉంచేలా మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో గుర్తించిన పార్కింగ్ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. భక్తులకు మంచి నీరు, వైద్య శిబిరాలు, మందులు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మార్నింగ్ వాక్ లో మాజీ మంత్రితో పాటు స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

బుక్కపట్నం నవంబర్ 18. ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండ్నల పరిదిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న వారి పై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా ఉన్నతాదికారుల వారి ఆదేశాల మేరకు పుట్టపర్తి ఇన్స్పెక్టర్ ,సబ్ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది కలిసి బుక్కపట్నం మండలంలో,రామ సాగరం క్రాస్ వద్ద అక్రమ మద్యం విక్రయిస్తున్న వారి పై దాడులు నిర్వహించి ఒకరిపై కేసు నమోదు చేసి వారిని వ్యక్తిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 20 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్స్ లను స్వాదినం చేసుకున్నాము . ఈ దాడులు నందు బి. నాగరాజు ఇన్స్పెక్టర్ , వారి సబ్ఇన్స్పెక్టర్ తీ. ఉమామనోహర్ రాజు మరియు పాల్గొనడమైంది.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

కొత్తచెరువు నవంబర్ 18. ప్రభాతవార్త..

2024 25 విద్యా సంవత్సరం . మార్చి /ఏప్రిల్ నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫీజు ను ఈనెల 26వ తేదీలోగా ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల చేత ప్రభుత్వ వెబ్సైట్ నందు ఫీజు చెల్లించాలని జిల్లా పరీక్షలు విభాగం కోఆర్డినేటర్ లాజర్ ఓ ప్రకటనలో తెలిపారు 50 రూపాయల అపరాధ రుసుం తో ఈనెల 27 నుంచి డిసెంబర్ 2 తేదీ లోపు, అలాగే 200 రూపాయలు అపరాధ రుసుముతో డిసెంబర్ 3 నుంచి 9 తేదీలోపు. 500 రూపాయలు అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి 16వ తేదీ లోపు పరీక్షలు ఫీజు చెల్లించాలని ఆయన తెలిపారు.

## మోటార్ మెకానిక్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మృతి

కొత్తచెరువు నవంబర్ 18. ప్రభాతవార్త

మండల పరిధిలోని లోచర్ల గ్రామానికి చెందిన తిప్పయ్య గారి పల్లి గంగాద్రి కుమారుడు తిప్పయ్య గారి పల్లి మోటార్ మెకానిక్ నరసింహులు (35)సోమవారం మధ్యాహ్నం మూడు గంటలు సమయంలో మల్లంపల్లి గ్రామంలో ఓరైతు పొలంలో విద్యుత్‌మోటార్ పనులుచేస్తుండగా ప్రమాదవశాస్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురయ్యారు ఆయన ను.హుటాహుటిన 108 సహాయంతో కొత్తచెరువు సామాజిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు అదే గ్రామంలో గత కొన్ని నెల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన మరువక ముందే గ్రామంలో మరో యువకుడు విద్యుత్ ప్రమాదంతో మృతి చెందడంతో పలువురు గ్రామస్తులు బంధువులు దిబ్బ్రాంతిని వ్యక్తం చేశారు ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న కుమారుడు కోల్పోవడంతో తల్లిదండ్రులు తీర్వ ఆవేదనకు గురయ్యారు ప్రభుత్వం ఆ కుటుంబాలన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యందే బాధ్యత

### - యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

పుట్టపర్తి టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త



ఎస్పీకి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్రంలోని బీడుపల్లి సమీపంలో గల సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల లో నాలుగు రోజుల క్రితం విద్యార్థి మృతి చెందిన సంఘటనకు యాజమాన్యమే బాధ్యత వహించాలని వెంటనే కళాశాలను సీజ్ చేయాలని జిల్లా ఐక్య విద్యా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కళాశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం కళాశాల ప్రాంగణంలో ప్రేమ సాయి అనే విద్యార్థిపై కొందరు విద్యార్థులు దాడి చేయడం జరిగిందన్నారు. దీనితో ఆ విద్యార్థి మృతి చెందాడన్నారు. కళాశాల యాజమాన్యం ఘర్షణను నివారించి ఉంటే ఆ విద్యార్థి మృతి చెందేవాడు కాదన్నారు. కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కళాశాలలో మాదక ద్రవ్యాలు కూడా వాడుతున్నట్లు తెలిసిందని దీనిపై కూడా సమగ్ర విచారణ చేయించాలని కోరారు. విద్యార్థి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. అనంతరం ఎస్పీ రత్నాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు కలెక్టరేట్ వద్ద ధర్నా

### -సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు

పుట్టపర్తి టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త




కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న ఆశాలు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశాలు ఆర్టీసీ డిపో నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివిఎల్ నర్సింహులు, జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2024 ఫిబ్రవరిన చలో విజయవాడ కార్యక్రమంలో అప్పటి ప్రభుత్వం ఆశ యూనియన్ నాయకులతో చేసుకున్న ఒప్పంద ప్రకారం జీవోలు అమలు చేయాలని, రాష్ట్ర సమితి పిలుపుమేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నామన్నారు. ఆశాలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ ఆరు, రిటైర్మెంట్ కాలం 62 ఏళ్లకు పెంచాలని, పదవి విరమణ సందర్భంగా లక్ష రూపాయలు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని డిమాండ్‌చేశారు. ముఖ్యంగా కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం తెగించి ఆశాలు గర్భవతులకు సేవలందించారని గుర్తు చేశారు. చలో విజయవాడ సందర్భంగా అప్పటి వైసిపి ప్రభుత్వం పది డిమాండ్లను ఒప్పుకొందని ఆతరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇతర మంత్రులకు, అధికారులకు ఆశాల సమస్యలను వివరిస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఐదు నెలలు అయినా కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ఓ తిప్పేంద్ర నాయక్ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సౌభాగమ్మ, ఉపాధ్యక్షురాలు రమాదేవి, సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్,బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

ధర్మవరం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త




భక్త కనకదాసు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కురుబ కులస్తులు

పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో శ్రీ భక్త కనకదాస 537వ జయంతి వేడుకలను ఘనంగా కురుబ కుల యువకులు, పెద్దలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రగుంట సర్కిల్ కురుబ కళ్యాణ మండపం నుంచి అత్యధిక సంఖ్యలో భారీ బైక్ర్యాలీని నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏపి విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కళ్యాణ మండపం అధ్యక్షులు మాలుగుండ్ల మల్లికార్జున, కార్యదర్శి కప్పల బలరాముడు, కోశాధికారి బండి ఉజ్జినప్ప, ఉపాధ్యక్షులు కోటి వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ.. కురుబ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లినప్పుడే సమస్యలను సాధించుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. కురుబల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. భక్త కనకదాస అందరికీ దిశా దశ నిర్దేశం చేశారని అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధించగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేవుని దర్శినం చేసుకోవాలన్న ధ్యేయంగా అందరూ ఉండాలని తెలిపారు. కురుబ కులంలో కనకదాసు జన్మించడం గొప్ప వరంగా ఉందనానరు. భక్త కనకదాసు యుగ పురుషుడని, కురుబ కులానికి వన్నెతెచ్చిన భక్తి అని వారి అడుగుజాడల్లో అందరూ నడిచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరక నారాయణస్వామి, బత్తలపల్లి ఉపసర్పంచు కోటి నరేష్, కోటి సురేష్, కౌన్సిలర్ కత్తే పెద్దన్న, బిసి సంఘం పట్టణ అధ్యక్షులు వెంకటేష్, అనిల్, గవ్వల బాబు, అడ్రస్ మహేష్, బిల్లే శ్రీనివాసులు, పోతులకుంట రమేష్, బిల్లే యజన్న, బోలుకొండ రాజా, పూజారి నరసింహులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శి మల్లా కాలువ, శ్రీకాంత , యువ నాయకులు మాలకొండ పృథ్వీరాజ్, దేవర సత్తి, నారాయణస్వామి, నరసింహులు, కత్తె కృష్ణ, కమతం ఈశ్వరయ్య, కోటి హర్షవర్దన్, కప్పల అశోక్, గుంజర మహేష్‌లతోపాటు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు ఇళ్లు లేని పేదలు ధర్నా

పెనుకొండ నవంబర్ 18 ప్రభాతవార్త



సిపిఐ ఆధ్వర్యంలోతహసిల్దార్ కార్యాలయం ముందు ఇళ్లు లేనిపేదలు ధర్నా చేస్తున్న దృశ్యం

పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలు ధర్నా చేసి ,తహసిల్దార్ శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందించారు. ధర్నాలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నిరుపేదల కోసం పట్టణాలలోఒక సెంటు గ్రామాలలో ఒకటిన్నర సెంటు ఇంటి నిర్మాణం కోసం కేటాయించారని, ఇంటి నిర్మాణానికి 1,80,000 రూపాయలు మాత్రమే ఆర్థిక సహాయం చేసే వారిని అక్కడ స్థలం లేక డబ్బులు చాలక చాలా ఇబ్బంది పడే వారన్నారు .ఇంటి నిర్మాణం కోసం ఉచిత ఇసుక ఇస్తామని మోసం చేశారన, అలాగే కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాగానే నిరుపేదల కోసం పట్టణాలలో 2సెంట్లు ,గ్రామీణ ప్రాంతాలలో 3 మూడు సెంట్లు స్థలాన్ని మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీని నెరవేర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు , ఇల్లు లేని నిరుపేద లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ గంగాధర్

గుడిబండ నవంబరు 18 ప్రభాతవార్త



కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

మండల పరిధిలోని దేవరహట్టి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపిడిఓ గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, తప్పనిసరిగా హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెన్నెల, డిజిటల్ అసిస్టెంట్ ఓంకార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 18-11-2024 PM 10:40 Page 1



## అక్రమ ఇసుక నిల్వలు సీజ్

డి. హిరేహాళ్, నవంబర్ 18 ప్రభాతవార్త:



ఇసుక అక్రమ నిల్వలను సీజ్ చేసిన అధికారులు

రెవెన్యూ, గనుల భూగర్భ శాఖ అధికారులతో కలిసి అక్రమ ఇసుక నిల్వలను సీజ్‌చేసి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు తమకు అందిన సమాచారంతో సోమవారం డి.హీరేహాళ్ మండలంలోని కళ్యం గ్రామ శివారులో అక్రమంగా నిల్వఉంచిన ఇసుకను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రెవెన్యూ, మైన్స్, పోలీస్ డిపార్ట్మెంట్ వారి సమక్షంలలో అక్రమంగా నిల్వ ఉన్న 14ట్రాక్టర్ల ఇసుక సుమారు 42క్యూబిక్ మీటర్ల ఇసుకను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఈ కార్యక్రమంలో గనుల భూగర్భ శాఖకు చెందిన రాయల్డీ ఇన్స్పెక్టర్ సుప్రజా, వీఆర్ఓ రఘు తదితరులు పాల్గొన్నట్లు ఎస్సై తెలిపారు.

## రాయదుర్గం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

రాయదుర్గం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:

రాయదుర్గం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఆంజినేయులు, మల్లికార్జునలు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం (2024-25) రాయదుర్గం మండల పరిధిలో చాలా గ్రామాలల్లో సరైన సమయంలో వర్షాలు పడకపోవడంతో పంటలు ఎండిపోయు నష్టం వాటిల్లిందని, భారీ వర్షాలు కారణంగా కూడా పంటలు నాశనమైయ్యాయని, కావున కరువు మండలంగా ప్రకటించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ తరుపున ప్రధాన డిమాండ్ చేశారు. తహసీల్దార్ స్పందించి కలెక్టర్ కార్యాలయంకు ఈ లేఖ ద్వారా విషయం తెలియజేయాలని వారు కోరారు.

## స్కూల్ విద్యార్థులకు కంటి వెలుగు కార్యక్రమం

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మండల పరిధిలోని ప్యాదిండి గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ఉరుకుందప్ప ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలోని, పిల్లలందరికీ కంటి పరీక్షలు చేసి, వారిలో కంటి సమస్యలు ఉన్న పిల్లలకు అద్దాలు కొరకు సిఫారస్ చేయడం జరిగిందన్నారు. పిల్లలు ఆడుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, అలాగే కంటి సమస్యలు వస్తే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికివెళ్లి డాక్టర్‌తో చూపించుకోవాలి, అంతేకాని నాటు వైద్యం చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్‌తోపాటు, ప్రియాంక సిహెచ్‌ఓ, మాధవి, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు

**-ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ నూతన బాధ్యులు**

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



మండలాల నూతన కమిటీల బాధ్యుల దృశ్యం

విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తామని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలాల బాధ్యులు పేర్కొన్నారు. ఉరవకొండ జరుగుతున్న యుటీఎఫ్ స్వర్ణోత్సవ మండల మహాసభల రెండవ రోజు సోమవారం ఉరవకొండ జోన్ పరిధిలోని ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్ల మండలాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఫెడరేషన్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, సహాయ కార్యదర్శులు సంజీవ, శేఖర్, పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీల బాధ్యలతో ప్రతిజ్ఞ చేయించారు.

**ఉరవకొండ మండల కమిటీ :** ఉరవకొండ మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా సంజప్ప, అధ్యక్షులుగా ఉమాపతి, సహాధ్యక్షులుగా శశికళ, ఇస్లాంబాషా, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా బండయ్య, కార్యదర్శులుగా మురళీకృష్ణ, సురేష్‌బాబు, గాయత్రి, మేరి, రాఘవేంద్రమ్మ, సుష్మాకుమారి, చంద్రశేఖర్, శివప్రసాద్, తిప్పన్న ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా రాము, వెంకటాచలపతి, బసవరాజు, నాగరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కొత్త భాస్కర్, సభ్యుడిగా నాగరాజు ఎన్నికయ్యారు.

**విడపనకల్లు మండల కమిటీ :** విడపనకల్లు మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, సహాధ్యక్షులుగా మల్లికార్జున, ఇందుమతి, ప్రధాన కార్యదర్శిగా ఎర్రిస్వామి, కోశాధికారిగా వన్నూరుస్వామి, కార్యదర్శులుగా ఆంజనేయులు, మస్తానప్ప, నాగేంద్రప్రసాద్, జయరాములు, ఎర్రిస్వామి, ప్రకాష్, సరస్వతి, శర్మస్‌బీ, గౌతమి, హేమలత, ఉమామహేశ్వరి ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా లక్ష్మీదేవి, రాధ, రఘు, చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా హేమ లక్ష్మమ్మ ఎన్నికయ్యారు.

**వజ్రకరూరు మండల కమిటీ :** వజ్రకరూరు మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసగుప్త, అధ్యక్షులుగా పావన మురళి, సహాధ్యక్షులుగా మైలారులింగ, శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా జయరాములు, కోశాధికారిగా వేణు, కార్యదర్శులుగారామచంద్రనాయక్, రామచంద్ర, రాంబాబు, మోహన్, సుధాకర్, మల్లేశ్వరి, షాలేం, మధుబాబు, ఆంజనేయులు, ధనుంజయ వర్మ ఎన్నికయ్యారు. జిల్లాకౌన్సిలర్లుగాజానకిరాములు, రాజ్‌కుమార్, నరసింహులు, చంద్రశేఖర్, అశోక్‌కుమార్, శైలజ, శ్రీధర్, చంద్రశేఖర్, రాజశేఖర్, ఆడిట్‌కమిటీకన్వీనర్‌గా శివ, సభ్యులుగా సంతోష్, రవిచంద్ర ఎన్నికయ్యారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ శాఖా గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సోమవారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు తదితర అంశాల్లో పోటీలు జరిగాయి. శాఖా గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడంలో భాగంగా పోటీలు జరుగగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందరబంగా శాఖా గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన వారోత్సవాల ముగింపురోజు ముఖ్య అతిథులుగా చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని వివరించారు.

## అర్హులైన పేదలకి ఇంటి స్థలాలు ఇవ్వాలి

పుట్టపర్తి టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త




ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలతోపాటు, పక్కా గృహాలు నిర్మించాలని పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పక్కా ఇంటి స్థలాలతోపాటు పక్కా గృహాలు మంజూరుచే యాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు కేటాయిస్తూ ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం కేవలం ఒక సెంటు మాత్రమే కేటాయించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వమైన పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'మీకు తెలుసా?' కార్యక్రమం

**-అవగాహన కల్పించిన రిడ్స్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మహేష్**

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రిడ్స్ సంస్థ బాధ్యులు

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మీకు తెలుసా అవగాహన కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ రిడ్స్-కళ్యాణదుర్గం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రిడ్స్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మహేష్ మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ, నివారణ తదితర అంశాలపై కూలంకుశంగా వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులపట్ల వివక్షత, చిన్న చూపు తగదని కలిసి మెలసి జీవించాలన్నారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏఆర్‌టీ మందులు, ఏపీఎస్ఏసీఎస్ ఆప్, టోల్‌ఫ్రీ నంబర్ 1097 గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాదరెడ్డి, ఖాదర్‌ఖాన్, ఏఎన్ఎం వరలక్ష్మి, రిడ్స్ సంస్థ ప్రతినిధులు షకీలా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## చాబాలలో ఘనంగా భక్త కనకదాసు జయంతి

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



చాబాలలో కనకదాసు చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ తదితరులు

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ మల్లెల జగదీష్ సచివాలయ సిబ్బంది కనకదాసు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ సామాజిక అసమానతలుతొలగి, కులవైషమ్యాలు లేకుండా సమసమాజంలో మనుషులంతా సమానమని చెప్పిన మహనీయులు కనకదాసు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్, వీఆర్ఓ సురేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, విలేజ్ సర్వేయర్ భాను, అగ్రికల్చర్ అసిస్టెంట్ కళ్యాణి, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామస్థులు వన్నూరు, మహేష్, గురు, నాగరాజు, రామన్న, సోపియంబాషా, హమీద్, రామిరెడ్డి నెట్టికల్లు తదితరులు పాల్గొన్నారు.

## పనులు అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి

**-కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విన్నవించిన ఎస్ఎఫ్ఐ**

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విన్నవిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశా లలో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దార్థ మాట్లాడుతూ 2020లో గురుకులంలో విద్యార్థుల కోసం మరుగుదొడ్లు, నీటి సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వం ఆయా సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేసిందన్నారు అయితే ఓహెచ్ఎస్ఆర్, మరుగుదొడ్ల పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాశిరకం గా పనులు చేయడమే కాకుండా పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశార న్నారు. ఇందుకు బాధ్యులైన అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయించాలని విన్నవించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సోము, స్థానిక నాయకులు వంశీ, నందు, హిరణ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు బాక్సుల మద్యం స్వాధీనం

రాయదుర్గం, నవంబర్ 18 ప్రభాతవార్త:

గుమ్మఘట్ట మండల పరిధిలోని మారెంపల్లి గ్రామంలో కె.తిప్పేస్వామి ఇంటి పరిసరాలలో మూడు బాక్సుల కర్ణాటక మద్యంను పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.సోమశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ వారి ఆదేశా మేరకు రాయదుర్గం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరములు అరికట్టు నిమత్తం ఎక్సైజ్ సుపరిండెంట్ టాన్స్‌పోర్స్ ఇన్స్పెక్టర్ మరియు రాయదుర్గం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించామన్నారు. ఎవరైనా అక్రమ మద్యం అమ్మినా, రవాణాచేసినా మాకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఈఎస్‌టిఎఫ్ సిబ్బంది, రాయదుర్గం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుబడిన మద్యంను చూపుతున్న పోలీసులు

## ప్రకృతి వైద్యమే పరమ ఔషదం

**- ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ గాయత్రి**

**-'ఆయుర్' ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య దినోత్సవం**

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ గాయత్రి

ప్రకృతి వైద్యమే పరమ ఔషదమని ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ గాయత్రి అన్నారు. ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా 'ఆయుర్' సంస్థ సోమవారం పట్టణంలోని షిరిడిసాయి కళ్యాణ మండపంలో ప్రకృతి వైద్య విశిష్టతపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆమె ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ మహాత్మా గాంధీ పూణేలో ప్రకృతి వైద్య ఫౌండేషన్ ట్రస్టును ప్రారంభించి అందులో శాశ్వత సభ్యులైన దినాన్ని ప్రతి ఏడాది ప్రకృతి వైద్య దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వ ఆయుష్‌శాఖ నిర్ణయం మేరకు జరుపుకోవడం జరుగుతోందన్నారు. జర్మనీ దేశానికి చెందిన డాక్టర్ బెనెడిక్ట్‌ను ప్రకృతి వైద్య పితామహుడిగా పిలుస్తారన్నారు. రసాయనాలులేని పంచ భూతాలతో చేసే వైద్యాన్ని ప్రకృతి వైద్యమని ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించడమే దీని లక్ష్యం అన్నారు. సహజ సిద్ధమైన ఎరువులతో పండించిన తృణ ధాన్యాలతో వండిన ఆహారంతోపాటు కనీసం ప్రతి ఒక్కరు 50శాతం ప్రకృతి సిద్ధమైన సహజ సిద్ధమైన పళ్లు, కూరగాయలు, ఆకుకూరలు తినాలి, కాఫీ, టీలకు బదులుగా కషాలను తాగడం అలవాటు చేసుకోవాలని, చల్లని నీటికి బదులు గోరు వెచ్చని నీటిని తాగాలని, చన్నీటి స్నానం చేయాలని, ప్రతిఒక్కరూ కనీసం ఒక గంట యోగ చేసినట్లైతే ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఆనందంగా జీవించగలుగుతారన్నారు. ఉదయం విద్యార్థులతో ప్రకృతి నడక, ప్రకృతితో మమేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్, యోగ మాస్టర్ పి.చంద్రశేఖర్, సాయినాధ సేవా సమితి ప్రతాప్, యోగ గురువు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం సందర్భంగా దీపోత్సవం

**వినాయక స్వామి దేవాలయంలలో ప్రత్యేక పూజలు**

కణేకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త:



ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మండల కేంద్రం ఉరవకొండ రోడ్డు నందు వెలిసిన శ్రీ వినాయక నగర్ నందు శ్రీ వినాయకస్వామి దేవాలయంలో కార్తీక మాసం సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఉమేష్‌స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగపూజ, పంచామృతాభిషేకం, మంత్రపుష్పం, ప్రసాద వినియోగం గావించి సాయంత్రం ఆకాలనీవాసులంతా కలిసదీపోత్సవకార్యక్రమం నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి. సిపిఐ గౌస్‌పీర్

కణేకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త:



సచివాలయంలో వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం పేద ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే ఇంటి పట్టాలు అందించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్‌పీర్ అన్నారు. కణేకల్లు పట్టణంలోని సిపిఐ మరియు ఏపి రైతు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కణేకల్లు పట్టణంలోని సచివాలయం నందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి గౌస్‌పీర్ మాట్లాడుతూ కణేకల్లు మండల వ్యాప్తంగా గత ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి స్థలం లేని నిరుపేదలకు పట్టణంలో ఒక సెంటు, గ్రామంలో ఒకటిన్నర సెంటు స్థలం ఇస్తూ దాని తోడు పట్టాలు మంజూరు చేశారన్నారు. మంజూరు చేసిన లేఔట్‌లో ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే జగన్ ఇచ్చిన ఆ స్థలం ఇల్లు నిర్మాణంకు సరిపోవడం లేదని, దాని తోడుగా ఇల్లు నిర్మానానికి హౌసింగ్ ద్వారా 1.80వేల రూపాయలు నగదు పునాదులకే సరిపోతాయన్నారు. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో మా ప్రభుత్వం అధికారంలో వచ్చినవెంటనే గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణంలలో రెండున్నర సెంట్లు స్థలం ఇచ్చి పట్టాలు మంజూరు చేస్తామని దానితోడు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణంకోసం నాలుగు లక్షలు రూపాయలు ఇస్తానని నమ్మ ఫలికారన్నారు. అధికారంలో వచ్చిన ఐదు నెలలు అయిందని, ఇంతవరకు ఇంటి స్థలం ఊసే ఎక్కడ చెప్పడం లేదని, కాబట్టి రాష్ట్ర సిపిఐ పార్టీ మరియు కార్మిక సంఘం నాయకులు పిలుపుమేరకు రాష్ట్రం అంతటా అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి సిపిఐ నాయకులతో ఇంటాంటికి వెళ్లి సమూచారం సేకరించి అర్జీలను తీసుకొని గ్రామ వార్డు సచివాలయం అధికారికి సమర్పించాలని అర్జీలు సమర్పించిన రోజు నుండి 30రోజుల లోపు వారు ఇచ్చిన అర్జీలను పరిశీలన చేసి అర్హులైన వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి గౌస్‌పీర్, మండల సహాయ కార్యదర్శి ములాన శర్మవలి, ఎస్.బషీర్ అహ్మద్, ఏపి కార్మిక సంఘం మండల కార్యదర్శి డి.చంద్రహుసేన్, కణేకల్లు పట్టణ ఇన్‌చార్జ్ జిఎం బాష, కణేకల్లు పట్టణ సహాయ కార్యదర్శి హనుమేష్, మైనార్టీ కార్యదర్శులు పి.హుసేన్, నూర్‌బాషా, రిజ్వాన్‌బాషా, సహాయ కార్యదర్శి ఎం.శర్మాస్, బి.లలిత, కోశాదికారి పి.హసీనా, ఇతర మహిళలు మరియు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## స్టాంప్‌వెండర్లపై చర్యలు తీసుకోవాలి

**- సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా**

గుంతకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త



సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

స్టాంపులను అధిక ధరకు విక్రయిస్తున్న వెండర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి స్టాంపులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జనన, మరణ, ఇంటి రిజిస్ట్రేషన్, తదితర వాటికి సంబంధించి స్టాంపులు అత్యవసరమవుతాయన్నారు. వీటివి ఆసరాగా చేసుకున్న కొందరు స్టాంప్‌వెండర్లు కృత్రిమ కొరత సృష్టించి 100 రూపాయల బాండును 140 నుండి 200 రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి వారిపై సబ్‌రిజిస్ట్రార్ చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు అవసరమైన స్టాంపులు అందించేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకే నాగరాజు, మారుతిప్రసాద్, జెగ్గలి రమేష్, కసాపురం రమేష్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గుంతకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త



వ్యాసరచన పోటీలను పర్యవేక్షిస్తున్న దృశ్యం

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణ గ్రంథాలయ అధికారి పి.కమ్మన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యా సహాయ అధికారి శ్రీదేవి, ఎంఇఒ మస్తాన్‌రావు హాజరై పోటీలను పర్యవేక్షించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 20వతేదీన వారోత్సవాల ముగింపురోజున ప్రోత్సాహక బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు గ్రంథాలయంలో వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథాలయ అధికారిని హేమలత, రికార్డ్ అసిస్టెంట్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఇంటి కల నెరవేర్చాలి

**- సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం ముందు ధర్నా**

గుంతకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త




సచివాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇంటి స్థలం కేటాయించి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం దోనిముక్కల గ్రామ సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రాముడురాయల్ మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికి ఇళ్ల నిర్మించి ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లేఅవుట్లను మార్చి స్థలాలను కేటాయించాలని వారు కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సుమలతకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రామాంజినేయులుయాదవ్, నాయకులు ఈశ్వరయ్య, గురుస్వామి, ఉమర్‌బాష, పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గుంతకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త



ఆర్డీఒకు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

బొమ్మనహాల్ మండలం చంద్రగిరి గ్రామంలో బిజెపి కార్యకర్త కృష్ణమూర్తిశెట్టిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఒ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వినతిపత్రం అందచేసిన వారిలో పట్టణాధ్యక్షులు వడ్డే రమేష్, నాయకులు బండారు కృష్ణమూర్తి, సింగంశెట్టి విశ్వనాథ్, కొలిమి రామాంజినేయులు, మహేష్, తదితరులు వున్నారు.

## సాగునీటి బడ్జెట్‌లో రాయలసీమకు 46 శాతం నిధులు కేటాయించాలి

**- ఒపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసులు**

గుంతకల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎం.శ్రీనివాసులు

రాయలసీమ భూభాగం ప్రకారం ప్రభుత్వం సాగునీటి బడ్జెట్‌లో 46 శాతం నిధులు కేటాయించాలని ఒపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రభుత్వాలు రాయలసీమ ప్రాజెక్టులకు తూతూమంత్రంగా 15 శాతం మాత్రమే నిధులు కేటాయిస్తూ వచ్చారన్నారు. దీంతో రాయలసీమ ప్రాజెక్టులు నిర్మాణానికి నోచుకోలేకపోయాయన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను వెడల్పు చేసి నీటి సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు పెంచాలని పేర్కొన్నారు. అలాగే ప్రధాన కాలువ నుండి పిల్ల కాలువలు ఏర్పాటు చేసి రాయలసీమలోని 4 జిల్లాల్లో ఉన్న 6 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వాలన్నారు. 2009 ప్రారంభించిన హెచ్ఎల్‌సి కాలువ ఆధునీకరణ పనులు 15 ఏళ్లు గడిచినా పూర్తి కాలేదన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి గుంతకల్లు, పెరవలి వద్ద రిజర్వాయర్లను నిర్మించాలన్నారు. అలాగే పిఏబిఆర్ ప్రాజెక్ట్‌లో 11 టిఎంసిల నీరు నిల్వ వుండేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, బాష, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఆర్థికంగా వృద్ధి చెందాలి

**- మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా**

గుత్తి, నవంబర్ 18 ప్రభాతవార్త



కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

ప్రజలు ప్రభుత్వం అందించే చేయూత ద్వారా పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా పేర్కొన్నారు. సోమవారం వీధి విక్రయదారులు, చిరువ్యాపారులకు శిక్షణ తరగతులు నిర్వహించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి వీధి విక్రయదారుల ఆత్మనిర్బార్ నిధి, పిఎం స్వానిధి పథకంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు మేనేజర్ జానకిరామ్‌రెడ్డి, మెప్మా సిబ్బంది శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

19-11pg10exHMNWJQE.qxd:19-11pg10exHMNWJQE.qxd 19/11/24 10:44 PM Page 1





# లోపించిన వ్యూహం

## మిడిలార్డర్, పేస్ బౌలింగ్‌లో ఫెయిల్యూర్


## భారత్ జట్టును వెంటాడుతున్న సమస్యలు

**ఢిల్లీ:** భారత్ జట్టులో సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా వ్యూహాత్యంగా వ్యవహరించాల్సి న సమయంలో అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకపోవడంలో వెనుకబడిపోతోంది. ఫలితంగా తరచూఅపజయాలను ఎదుర్కొంటోంది. టీమిండియా దక్షిణాఫ్రికాతో 3-1తో టీ20 సిరీస్ గెలిచింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్ జట్టులో ఎక్కువ మంది యువఆటగాళ్లు ఉన్నారు. అయితే దక్షిణాఫ్రికాలో సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు భారతన వీరిని ఉపయోగించుకుంది. ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచిన భారత్ ఇందులో అద్భుత ప్రదర్శన చేసింది. అయితే సిరీస్ గెలిచిన తర్వాతకూడా కొన్ని సమస్యలు భారత్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మిడిలార్డర్ తో పాటు, పేస్ బౌలింగ్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయి. మిడిలార్డర్ విషయంలో భారత్ జట్టు మరింత రాణించాల్సి ఉంది. దక్షిణాఫ్రికాలో భారత్ గెలిచిన మూడు మ్యాచ్‌ల్లోనూ టాప్ ఆర్డర్ ప్రదర్శనే నిర్ణయాత్మకమైంది. తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్ సెంచరీ చేయగా, మూడో మ్యాచ్‌లో తిలక్ వర్మ సెంచరీతో హీరోగా నిలిచాడు. నాలుగో మ్యాచ్‌లో సంజు, తిలక్ ఇద్దరూ సెంచరీతో రాణించారు. బ్యాటింగ్‌తో భారత్ విజయాల్లో టాప్ ఆర్డర్ ఆటగాళ్లు నిర్ణయాత్మకంగా నిలిచారు. అయితే భారతన మిడిలార్డర్ ప్రదర్శన నిరాశపరిచింది. బ్యాటింగ్‌లో రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా ఆశించిన మేర రానించలేకపోతున్నారు. ఈ స్థితిలో మిడిలార్డర్ ఆట తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా సిరీస్ గెలిచినప్పుడు బౌలింగ్‌లో ప్రధానంగా స్పిన్నర్ల బలం ఉంది. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. పేస్ లైన్‌లో అర్షదీప్ సింగ్ ఉన్నా కానీ భారత్ జట్టుకు తొలిసారి ఎంపికయిన విజయకుమార్, వైశాఖ్, యశ్‌దయాళ్‌లకు ఆడే అవకాశం దక్కలేదు. ఖరత్ తదుపరి టీ20 సిరీస్ ఇంగ్లండ్‌తో జరగనుంది. ఇందులో భారత్ సీనియర్ ఆటగాళ్లు తిరిగి రానున్నారు. అప్పుడు భారత్ యువ పేసర్లను దూరం పెట్టాల్సి ఉంటుంది. ఇక మిడిలార్డర్‌లో రింకూ సింగ్‌పై టీమిండియా నమ్మకంతో ఉంది. కానీ దక్షిణాఫ్రికాలో మాత్రం మెరవలేకపోయాడు. తిలక్ వర్మ రెండు సెంచరీల ఫామ్‌తో భారత్ రింకూను ఈ ఆటగాడితో భర్తీ చేయవచ్చు. రింకూ సింగ్, తిలక్ వర్మ బ్యాటింగ్‌తో పాటు, స్పిన్నర్లుగా ఉపయెగపడుతున్నారు. అయితే ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే, భారత్ తిలక్ వర్మకు మద్దతు నిచ్చి రింకూ సింగ్‌ను జట్టును తొలగించే అవకాశం ఉంది.

## సిఎం ట్రోఫీ ఇండియా ఛాంపియన్‌గా శివాని, రోహన్



**ఢిల్లీ:** సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా రుత్విక, రోహన్ ద్వయం నిలిచింది. ఈ టోర్నమెంట్ డబుల్‌న విభాగంలో తెలంగాణ అమ్మాయా గద్దె రుత్విక శివాని, రోహన్ కపూర్ జోడీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో శివాని-రోహన్ జంట అదరగొట్టింది. ఈ టోర్నమెంట్‌లో 21-16,, 19-21, 21-12తో టాప్ సీడ్ అమృత ప్రముదేశ్-అశిత్ సూర్య ద్వయంపై విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్, డబుల్స్, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఐదు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులకే విన్నర్స్, రన్నరప్ ట్రోఫీ దక్కడం విశేషం. మహిళల సింగిల్స్ టైటిల్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ కైవసం చేసుకుంది. గత వారం హైదరాబాద్ వేదికగా జరిగిన ఎన్ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీలోనూ ఈ ఐదు విభాగాలోలన భారత్ ఆటగాళ్లకు విన్నర్స్, రన్నరప్ ట్రోఫీలు లభించాయి. తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గా నిలిచిన శివాని, రోహన్ జంట, ఇప్పుడు సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్ టైటిల్‌ను దక్కించు కోవడం గమ నార్హం.



# జపాన్‌పై 3-0తో జయభేరి

## ఎదురు లేని భారత్ హాకీ అమ్మాయిల టీమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ లీగ్‌లో ఎదురు లేని ప్రదర్శనతో దూసుకెళుతోంది. బీహార్‌లో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ మహళల జట్టు 3-0తో జపాన్‌పై ఘన విజయం సాదించింది. భారత్‌తరపున నవనీత్‌కౌర్ 37వ నిముషం, దీపిక కుమారి 47వ నిముషం, 48వ నిముషంలో గోల్స్ నమోదు చేశారు. ఈ పోరులో తొలి క్వార్టర్ నుంచే భారత్ స్ట్రయికర్లు తమ దాడులకు పదును పెట్టడంతో 3 పెనాల్టీ కార్నర్ అవకాశాలు లభించాయి. 8వ నిముషంలో దీపిక తొలి ప్రయత్నాన్ని ప్రత్యర్థి గోల్‌కీపర్ యూ కుడో చాకచక్యంగా అడ్డుకుంది. మిడ్‌ఫీల్డర్లు కెవేటన్ సలీమా టేటీ, నేహా, షర్మలా దేవి రెండో క్వార్టర్‌లో చక్కని సమన్వయంతో ఫార్వర్డ్ లైన్‌కు గోల్స్ అవకాశాలు సృష్టించారు.. కానీ జపాన్ రక్షణ పంక్తి అడ్డుకోగలిగింది. దీంతో దీపికి రెండో ప్రయత్నం కూడా విఫలమైంది. ఎట్టకేలకు మూడో క్వార్టర్‌లో భారత్ ఖాతా తెరచింది. వైస్‌కెప్టెన్ నవనీత్ కౌర్ రివర్స్ షాట్ కొట్టి ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆఖరి క్వార్టర్ మొదలవ గానే దీపికి చెలరేగింది. ప్రత్యర్థి రక్షణ శ్రేణిని ఛేదించుకుని గోల్ పోస్టు లక్ష్యంగా దాడులు చేసింది. ఈ క్రమంలో వరుస పెనాల్టీ కార్నర్లను దీపిక గోల్స్‌గా మలిచి భారత్‌ను గెలిచే స్థితిలో నిలిపింది. చివరి వరకూ ఇదే ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత్ ప్రత్యర్థికి మాత్రం ఒక్క గోల్ కొట్టకుండా ఎక్కడికక్కడ కట్టడి చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో దీపిక దూకుడుకు ప్రత్యర్థి డిఫెండ ర్లు చేతులెత్తేస్తున్నారు. ఈ టోర్నీలోనే ఆమెది అసాధారణ ప్రదర్శనగా నిలిచింది. నాకౌట్‌కు ముందే దీపిక 10 గోల్స్ సాధించగా, అందులో 4 ఫీల్డ్ గోల్స్, 5 పెనాల్టీ కార్నర్ గోల్స్ ఉన్నాయ. మరొకటి పెనాల్టీ స్ట్రోక్‌తో చేసింది. ఇక ఆడిన మూడు గెలిచిన భారత్ 15 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలువగా, పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, రజత పతక విజేత చైనా 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

# పాక్‌కు ఘోర పరాభవం

**ఢిల్లీ:** స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా చేతిలో పాకిస్థాన్ ఘోర పరాభవాన్ని చవిచూపింది. టీ20లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో 3-0తో ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన మూడో టీ20లో ఆసీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 18.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో బాబర్ అఝుమ్ 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, హానీబుల్లా ఖాన్ 24 పరుగులు, షాహీన్ అఫ్రిది 16 పరుగులు, ఇర్ఫాన్ ఖాన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా విజృంభించి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. అరోన్ హార్డీ 3 వికెట్లుతో పాకిస్థాన్ నడ్డి విరచగా, ఆడమ్ జంపా 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్ 2 వికెట్లు, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఇల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 118 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 3 వికెట్లు కోల్పోయి కేవలం 11.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. మార్కెస్ స్టోయినిస్ 27 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 61 పరుగులు చేసి పాక్ బౌలర్లను చీల్చిచెండాడు. జోష్ ఇంగ్లీస్ 24 బంతుల్లో 27 పరుగులు, జేక్ ఫ్రెజర్ 11 బంతుల్లో 18 పరుగులు, టీమ్ డేవిడ్ 3 బంతుల్లో 7 పరుగులు, మాథ్యూ షార్ట్ 4 బంతుల్లో 2 పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, జహాన్‌దాద్ ఖాన్, అబ్బాస్ అఫ్రిది తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా తొలి రెండు మ్యాచ్‌ల్లో కూడా గెలుపొంది సిరీస్‌ను దక్కించుకోగా, సోమవారం నాటి నామినల్ మ్యాచ్‌లో సైతం పాకిస్థాన్‌ను చిత్తు చిత్తు చేసి పూర్తి ఆధిక్యాన్ని సంపాదించింది.







## రెండో వన్డేలో శ్రీలంక విక్టరీ

### 3 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆతిథ్య శ్రీలంక సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 45.1 ఓవర్లలో 209 పరుగులకే ఆలౌట్ అయింది. మార్క్ చాప్‌మన్ 81 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 76 పరుగులు, మిచెల్ హే 62 బంతుల్లో 4 ఫోర్లుతో 49 పరుగులు చేసి రాణించారు. లంకక బౌలర్లలో వాండర్సే, తీక్షణ చెరో 3 వికెట్లు తీయగా, అసిత ఫెర్నాండో 2 వికెట్లు పడగొట్టాడు.

అనంతరం 210 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు లంకేయులు తీవ్రంగా శ్రమించారు. చివరకు 46 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుశాల్ మెండీస్ 102 బంతుల్లో 6 ఫోర్లు చేసి 74 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీ చేయగా, మిగిలిన వారిలో ఓపెనర్ నిసాంక 28 రుగులు, అవిష్క ఫెర్నాండో 5 పరుగులు, అలసంక 13 పరుగులు, సమరవిక్రమ 8 పరుగులు, కమిందు 0 పరుగులతో విఫమవడంతో లంక 163 పరుగులకే 7 వికెట్లు



కోల్పోయింది. 83 బంతుల్లో 47 పరుగులు చేయాల్సి ఉండగా, కుశాల్, మహీశ్ తీక్షణ 44 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 27 పరుగులు చేయగా, అభేధ్యమైన 8వ వికెట్‌కు అవసరమైన 47 పరుగులు జోడించి జట్టును గెలిపించారు. బ్రాస్‌వెల్ 4 వికెట్లు, సాంట్నర్, ఫిలిప్స్, స్మిత్ తలా ఒక వికెట్ తీశారు. ఈ నెల 19వ తేదీన ఇదే వేదికపై ఆఖరి వన్డే జరగనుంది. కాగా 2012 తర్వాత న్యూజిలాండ్‌పై శ్రీలంక వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి.

# వాణిజ్యం

# ఇంకెంతకాలం ఈక్విటీ నష్టాలు?



**ముంబై, నవంబరు 18:** దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీనష్టాలను చూస్తు న్నాయి. గడచిన వారం రోజులుగా స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడుకు లకు లోనయ్యాయి. ఈ క్రమంలో వరుస నష్టాలు దేశీయస్టాక్‌మార్కెట్ ఇన్వెస్టర్లను కుదేలు చేశాయి. ఇప్పుడు చాలా మందిలో ఉన్న అను మానాలు ఏంటంటే ఇంకెన్నాళ్లు ఈ పతనం కొనసాగుతుంది అనేదే. ఈ యేడాది ప్రారంభం నుంచి సెప్టెంబర్ వరకు మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు ఏకంగా 20శాతం వరకు భారీ ర్యాలీని చూశాయి. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు నుంచి మార్కెట్లలో తీవ్ర ఒడుదడుకులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మార్కెట్లు ఇటీవలి కాలంలో 10 శాతం మేర కరెక్షన్ చూశాయి. వాస్తవానికి రెండవ త్రైమాసికంలో కార్పొరేట్‌కంపెనీల ఫలితాలు మార్కెట్లను ఇంప్రెస్ చేయలేకపోయాయి. ఇదే క్రమంలో భారతదేశం నుంచి పక్కనే ఉన్న చైనా మార్కెట్లకు విదేశీసంస్థాగత ఇన్వెస్టర్లు తమ డబ్బును తరలించటంతో మార్కెట్లుపతనాన్ని చూస్తు న్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ట్రంప్ విక్టరీతో డాలర్ సైతం భారీగా బలపడటం మార్కెట్లలో సెంటిమెంట్లను పూర్తిగామార్చేశాయి. గతనెల చివర్లో అంటే సెప్టెంబర్ 29న బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ తన గరిష్ఠస్థాయి నుంచి ఇప్పటివరకు దాదాపు 10 శాతం అంటే 8,553.44 పాయింట్లు కోల్పోయింది. ఇదే క్రమంలో మరో సూచి నిఫ్టీ సైతం 10శాతానికిపైగా కరెక్షన్ చూసింది. ఈ క్రమంలో కొందరు మార్కెట్‌నిపుణులు మాత్రం ఓవర్ వాల్యుయే షన్లే దీనికి కారణంగా చెబుతున్నారు. 2024లో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ల నుంచి 2,413 మిలియన్ డాలర్లను వెనక్కితీసుకోగా, తైవాన్‌మార్కెట్ల నుంచి 14,122 మిలియన్ డాలర్లు, థాయ్‌లాండ్ మార్కెట్లనుంచి 3,606 మిలియన్ డాలర్లు వెనక్కి తీసుకున్నారు. అయితే కొరియన్ మార్కెట్లో 5,965 మిలియన్ డాలర్లు, ఇండోనేషియాలో 2,025 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడైంది. ప్రస్తుతం విదేశీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల మొత్తం పెట్టుబడులు భారతీయ మార్కెట్లలో ఏకంగా 12యేళ్ల కనిష్ఠానికి దిగజారాయి. రానున్న కొద్ది రోజుల పాటు ఇదే ధోరణి కొనసాగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెలలో మొదటి 15 రోజుల కాలంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏకంగా రూ.22,420 కోట్ల మేర అమ్మకాలు చేపట్టారు. అదే గత నెలలో వీరి అమ్మకాలు రూ.94,017 కోట్లుగా ఉన్నాయి.

# హోండా కార్లపై డిస్కౌంట్ జాతర




**ముంబై, నవంబరు 18:** ప్రస్తుతం హోండాకార్స్ అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి కార్లపై భారీ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ జెడ్ఎక్స్ ట్రిమ్‌పై రూ.1.26 లక్షల వరకు తగ్గింపుతో అందు బాటులో ఉంది. ఎస్ ట్రిమ్ రూ.96,000 తగ్గింపుతో లభిస్తుండగా, అమేజ్ రూ. 86,000 తగ్గింపును అందిస్తు న్నారు. హోండా సిటీకు సంబంధించిన జెడ్ఎక్స్ ట్రిమ్ రూ.1.07లక్షల తగ్గింపుతో లభిస్తుంది. అయితే ప్రీమియం సెడాన్ యొక్క ఇతర ట్రిమ్‌లు రూ.92,000 వరకు ప్రయోజ నాలను అంది స్తాయి. సిటీ ఈ హెచ్‌ఈవీ కూడా రూ.65,000 వరకు ఇయర్ ఎండ్ తగ్గింపుతో అందుబాటులో ఉంది. భారత దేశంలో హోండాకు సంబం ధించిన ఫ్లాగ్లిప్ ఉత్పత్తి అయిన ఎలివేట్ ఎస్‌యూవీ జెడ్ఎక్స్ ట్రిమ్‌పై రూ.86,000 తగ్గింపును అందిస్తుంది. కాంపాక్ట్ ఎస్‌యూవీకు సంబంధించిన ఎస్‌వీ, వీ, జెడ్ ట్రిమ్స్ పై రూ.76,000 వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ భారతదేశంలో రూ.7.19 లక్షల నుంచి రూ.9.95 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. హోండా సిటీ రూ.11.82 లక్షల నుండి రూ.16.35 లక్షల (ఎక్స్ షోరూమ్), సిటీ ఈహెచ్‌వీ రూ.19 లక్షల నుండి రూ. 20.55లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులోఉన్నాయి. హోండా ఎలివేట్ ధరలు రూ.11.69 లక్షల నుంచి ప్రారంభమై రూ.16.43 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉన్నాయి. హోండా అమేజ్‌ను భారతదేశంలో పరిచయం చేయడానికి సిద్ధమవుతోంది. బ్రాండ్ ఇటీవలే సబ్ కాంపాక్ట్ సెడాన్‌కు సంబంధించిన కొత్తవెర్షన్ డిజైన్‌స్కెచ్‌లను షేర్ చేసింది. కొత్త అకార్డ్, సివిక్, సిటీవంటి బిగ్ సెడాన్లు హోండా లైనప్‌లను కొత్తఅమేజ్ డిజైన్ తలపించేలా ఉంది. 2024 అమేజ్ ఇంటీరియర్ కూడా సవరించేఅవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కొత్త లేఅవుట్ ఉంటుంది. హోండాఅమేజ్ లేటెస్‌వెర్షన్ కొన్ని నెలల్లోనే భారత దేశంలో లాంచ్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# చైనాలో 5.9% తగ్గిన ఇళ్ల ధరలు



**చైనా, నవంబరు 18:** చైనాలో కొత్త ఇళ్ల ధరలు భారీగా తగ్గుతున్నాయి. గతేడాది అక్టోబరు నెలతో పోలిస్తే ఈ సారి గృహాల ధరలు 5.9 శాతం పడి పోయాయి. అంతకుముందు సెప్టెంబరులో ఇది 5.8 శాతం పడిపోయింది. వరుసగా గత 16 నెలల నుంచి కొత్త ఇళ్లధరలు తగ్గుతుండడం విశేషం. 2015 అక్టోబరు నెలతో పోలిస్తే యేడాది ప్రాతి పదికన గత తొమ్మిదేళ్లుగా వీటి ధరలు భారీగా తగ్గి పోతున్నాయి. అయితే చైనా ప్రభుత్వం వీటి ధరలను స్థిరీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఒక నివేదిక ప్రకారం, చైనాలోని ప్రధాన నగరాలతోపాటు టైర్2, టైర్3 పట్టణాల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా తగ్గిపోయింది. దాంతో కొత్త ఇళ్ల ధరలు క్షీణిస్తున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో ఇది మారనుంది. రానున్న రోజుల్లో గృహాల ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉందని 75.9శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇటీవల చేసిన సర్వేలో 70 నగరాల్లో కేవలం మూడింటిలో మాత్రమే అక్టోబరు నెలలో గృహాల ధరలు పెరిగాయి. చైనాలోనే అతిపెద్ద కంపెనీగా పేరున్న రియల్ ఎస్టేట్ సంస్థ ఎవర్‌గ్రాండ్ గ్రూప్ 2021లో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దాని ప్రభావం చైనాపై బలంగానే ఉంది. ఆ సంక్షోభం తర్వాత చైనా ప్రాపర్టీ సెక్టార్‌కు మద్దతుగా కొన్ని విధానాలు ప్రవేశపెట్టింది. ఈ విధానాల ప్రభావం త్వరలోచూడబోతున్నామని ప్రభుత్వం తెలిపింది. రానున్నరోజుల్లో ప్రాపర్టీ మార్కెట్ స్థిరీకరించబడుతుందని ధీమావ్యక్తం చేసింది.

# ఐపిఒకు సిఐఇఎల్ హెచ్‌ఆర్



**ముంబై, నవంబరు 18:** సిఐఇఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ కంపెనీ ఐపీవోకు వస్తోంది. వాస్తవానికి ఇదొక హ్యూమన్ రిసోర్సెస్ కంపెనీ. ఈ ఇండస్ట్రీ నుంచి వస్తున్న రెండవ ఐపీవో కావటం దీని ప్రత్యేకత. దీనికి ముందు తొలుత హెచ్‌ఆర్ సొల్యూషన్ సంస్థ టీమ్‌లీజ్ సర్వీసెస్ మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా మార్కెట్ల నుంచి రూ.450 కోట్ల వరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టీమ్ లీజ్ కంపెనీ కేవలం రిక్రూట్మెంట్ సేవలను మాత్రమే అందిస్తుంది. అందుబాటులో ఉన్న ఐపీవో ఫైలింగ్స్ సమాచారం ప్రకారం కంపెనీ మొత్తం రూ.450 కోట్లను సమీకరించాలని చూస్తుండగా, ఇందులో దాదాపు రూ.350 కోట్లకు ఫ్రెష్ ఇష్యూ ఉంటుందని తెలుస్తోంది. మిగిలిన భాగం ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఐపీవోకి ముందు కంపెనీ తొలిసారిగా తన వార్షిక ఆదాయం రూ.1000కోట్ల మార్కును దాటడం గమనార్హం. అలాగే దాదాపు నెల కిందట కంపెనీ ముంబైకి చెందిన థామస్ ఎసెస్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కొనుగోలు చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా 3సంస్థలను కొనుగోలుచేయాలని చూస్తున్నట్లు వెల్లడైంది. పాండియరాజన్ కరుప్పసామి, హేమలత రాజన్, ఆదిత్య నారాయణ్ మిశ్రా, సంతోష్ కుమార్ నాయర్, దొరైస్వామి రాజీవ్ కృష్ణన్ కంపెనీ ప్రమోటర్లుగా ఉన్నారు. వాస్తవానికి 2015లో స్థాపించబడిన సిఐఇఎల్ కంపెనీ చెన్నై కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. కేవలం 9 ఏళ్ల కాలంలోనే కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి తన ఐపీవోను ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశ వ్యాప్తంగా 43 నగరాల్లో 92 కార్యాలయాలు ఉన్నాయి. జూన్ 30, 2024 నాటికి వివిధ రంగాల్లోని 3,958 కంపెనీలకు సేవలను అందించింది. కంపెనీ ఆదాయంలో 52 శాతం ప్రస్తుతం టాప్20 మంది కస్టమర్ల నుంచి పొందుతోంది. కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.1.12 కోట్లు, 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.4.14 కోట్ల రుణ చెల్లింపులను కలిగి ఉంది. తన అనుబంధ సంస్థల్లో మిగిలిన వాటాను కొనుగోలు చేయడానికి కంపెనీ 2527 ఆర్థిక సంవత్సరంలో మరో రూ.22 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఇక్రా పేర్కొంది.


# ఓపెన్‌ఎఐతో పోటీకి సరికొత్త ప్లాన్

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ను అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా.. చైనాతో పోటీ పడేందుకు కావలసిన అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని ఓపెన్‌ఎఐ పిలుపునిచ్చింది. దీనికోసం యూఎస్ దాని మిత్రదేశాలు కలిసి పనిచేయాలని కోరింది. వాషింగ్టన్‌లో జరిగిన సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నిర్వహించిన ఓపెన్ ఎఐ కొత్త పాలసీ బ్లూప్రింట్‌లో ఈప్రతిపాదన. ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్‌లో అమెరికా తన అధిక్యాన్ని ఎలా కొనసాగించాలో ఓపెన్‌ఎఐ వివరించింది. ఇదే జరిగితే ఎస్ మిత్ర దేశాలు లేదా యూదులు గ్లోబల్ నెట్ వర్క్ కూడా పెరుగు తుంది. చైనానుంచి మనదేశాన్ని, మిత్ర దేశాలను రక్షించుకోవడానికి ఎఐ అవశ్యకతను కూడా ఓపెన్‌ఎఐ ఫ్లోర్. దేశం వేగంగా అభివృద్ధి చెందడానికి ఎఐఒ అద్భుతమైన అవకాశం అని, ప్రజాస్వామ్య విలువలతో కూడిన ఎఐను అందించడం, ఇంకా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చడం కూడా ఎఐ ద్వారా సాధ్యమవుతుందని స్పష్టం చేసింది. ఎఐను అభివృద్ధి చేయడానికి అవసరమైన చిప్పపవర్, డేటా సెంటర్ల సరఫరాను విస్తరించేందుకు ఓపెన్‌ఏఐఐ గతంలో కూడా ప్రయత్నించింది.దీనికోసం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సామ్ ఆల్ట్మన్ యూఎస్ అధికారులతో సమావేశమైప్రణాళికను రూపొందించారు. ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఎఐను అభివృద్ధి చేయడానికి సుముఖతచూపిస్తున్నారు.



## ఎన్‌పిఎస్ స్కీమ్ కొత్త రూల్స్

**ముంబై, నవంబరు 18:** కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో భాగమైన వారందరికీ అలర్ట్. ఎన్‌పీఎస్ పథకానికి సంబంధించి కేంద్రం కొత్త రూల్స్ తీసుకొచ్చింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (ఎన్‌పీఎస్ అమలు)రూల్స్ 2021 పరిధిలోని రూల్ 10 కచ్చితంగా పాటించాలని సెంట్రల్ గవర్నమెంట్ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ విభాగం. ఈ ఆదేశాల ప్రకారం నేషనల్ పెన్షన్ సిస్టమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్క కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా పాత పెన్షన్ స్కీమ్ బెనిఫిట్స్ పొందాలంటే సూచించిన పనులను వెంటనే పూర్తి చేయాల్సి ఉంటుంది. పెన్షన్ స్కీమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఉద్యోగి రెండు



ఫామ్స్ సబ్మిట్‌చేయాల్సి ఉంటుందని డీఓపీపీడబ్ల్యూ స్పష్టం చేసింది. వాటి గురించి తెలుసుకుందాం. ఈ మేరకు అక్టోబర్ 25, 2024 రోజునే ఆఫీస్ మెమోరండం జారీ చేసింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 2021లోని రూల్10 ప్రకారం, ఎన్‌పీఎస్ పథకంలోకి వచ్చే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో చేరే సమయంలోనే తమకు పెన్షన్ ఏ విధంగా రావాలనేదానిపై ఆప్షన్ ఎంచుకోవాలి. ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ ఎక్స్‌ట్రార్డినరీ పెన్షన్ రూల్స్‌కింద పెన్షన్ అందుకునేందుకు ఫామ్1 సబ్మిట్ చేయాలి. విధుల్లో చేరేసమయంలోనే ఫామ్1 సబ్మిట్ చేయడం ద్వారా సర్వీసులో ఉండగ మరణించినా, రిటైర్మెంట్ సమయంలో రావాల్సినబెనిఫిట్స్, పెన్షన్ వస్తుందనిపేర్కొంది. మరోవైపు, కొత్తగా ఉద్యోగంలో చేరిన వారైనా లేదా ఇప్పటికే చాలాకాలంగా విధులు నిర్వర్తిస్తున్న వారైనా నేషనల్‌పెన్షన్‌సిస్టమ్‌లో ఉన్నట్లయితే వారు సైతం ఫామ్ 1 సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ విధుల్లో చేసేటప్పుడు పెన్షన్ బెనిఫిట్స్ ఆప్షన్ ఎంచుకునేందుకు ఈ ఫామ్ 1 అవకాశం కల్పిస్తుంది.ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల వివరాలు సైతం వేరే ఫామ్‌ద్వారా సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అందుకు వారు ఫామ్2ను ఎంచుకోవాలి. ఫామ్1తో పాటు కుటుంబ సభ్యుల పేర్లతో ఫామ్ 2 హెడ్ ఆఫీసులో అందించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.